పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 18 | శనివారం 18-4-2026 | పేజీలు 12 | వెల 5/-

## మహిళా బిల్లు వైఫల్యానికి బీజేపీదే బాధ్యత: కేటీఆర్




**హైదరాబాద్, ఏప్రిల్ 17 మీడియా టుడే**
మహిళా లోకానికి వెంటనే అందాల్సిన రిజర్వేషన్లు.. బీజేపీ కుటిల రాజకీయాల వల్లే దూరమయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ సహా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలికినప్పటికీ... డీలిమిటేషన్ పేరుతో చిక్కుముళ్లు తెచ్చిపెట్టి బిల్లు విఫలమయ్యేలా చేసిందన్నారు. మహిళా సాధికారతపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని తేలిపోయిందన్నారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లతోనే మహిళా రిజర్వేషన్లను అమలుచేసి ఉంటే సమస్య వచ్చేది కాదన్నారు. దీనికి మహిళల రిజర్వేషన్ల అంశాన్ని ముడిపెట్టి వారి భుజాల మీదనుంచి దక్షిణాది రాష్ట్రాల గొంతు కోయాలని చూసిందన్నారు. దీంతో ఒక చారిత్రక అవకాశం చేజారిపోయిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల్లో లబ్ధి కోసం మహిళలను వెన్నుపోటు పొడిచిన పార్టీగా బీజేపీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. డీలిమిటేషన్ నిబంధన లేకుండా మహిళా రిజర్వేషన్ల కోసమే కొత్త బిల్లును ప్రవేశపెట్టి, రానున్న ఎన్నికల నుంచే దాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని డీలిమిటేషన్‌పై విస్తృత చర్చ చేపట్టాలన్నారు. కశ్మీర్, అస్సాంలలో దేశవ్యాప్త డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా సీట్లపెంపు చేపట్టిన కేంద్రం.. తెలంగాణలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు.

# విపక్ష విజయం

### 2/3 మెజారిటీ లేక వీగిన మహిళా బిల్లు డీలిమిటేషన్ బిల్లు వెనక్కి

### ఓటింగ్‌లోపాల్గొన్న 528 మంది సభ్యులు.. అనుకూలంగా 298.. వ్యతిరేకంగా 230 ఓట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: మీడియా టుడే**
విపక్షాలే విజయం సాధించాయి. మోదీ సర్కారు ఓడిపోయింది. రాజ్యాంగ సవరణ బిల్లుకు ఆమోదం పొందడానికి అవసరమైన సంఖ్యాబలం లేకపోయినా.. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ కల్పించేందుకు, 2011 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ సీట్లను పెంచేందుకు మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కీలకమైన రాజ్యాంగ సవరణ బిల్లు 68 ఓట్ల తేడాతో వీగిపోయింది. ఈ బిల్లులను ఆమోదించే విషయంలో ప్రతిపక్షాలను ఒప్పించేందుకు చివరి వరకూ మోదీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఈ రాజ్యాంగ సవరణ బిల్లుపై ఓటింగ్‌లో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. అందులో మూడింట రెండువంతుల మెజారిటీ రావాలంటే 352 ఓట్లు అవసరం కాగా.. బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు మాత్రమే వచ్చాయి. ప్రతిపక్షాలన్నీ సంఘటితం కావడంతో బిల్లుకు వ్యతిరేకంగా 230 ఓట్లు పడ్డాయి. దీనితో రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్న డీలిమిటేషన్ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల బిల్లులను కూడా ఉపసంహరించుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. శనివారం నాడు ఉభయ సభాధిపతుల ముగింపు వాక్యాలు, వందేమాతరంతో పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడనుంది. కేంద్రంలో 12 సంవత్సరాల మోదీ పాలనలో ఒక రాజ్యాంగ సవరణ బిల్లును సభ తిరస్కరించడం ఇదే మొదటి సారి. దేశంలోని అన్ని రాష్ట్రాలకూ ప్రస్తుతం ఉన్న ప్రాతినిధ్యం ఏ మాత్రం తగ్గకుండా.. అన్ని రాష్ట్రాలకూ 50 శాతం మేర సీట్లను పెంచుతామంటూ గురువారం సభ సాక్షిగా ప్రకటించిన ప్రభుత్వం బిల్లులో మాత్రం ఆ విషయాన్ని పేర్కొనలేదు. 2011 జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ సీట్లను పెంచుతామనే బిల్లులో పేర్కొంది. బిల్లులపై గురువారం మొదలైన చర్చ శుక్రవారం కూడా కొనసాగింది. బిల్లుకు వ్యతిరేకంగా డీఎంకే ఎంపీ ఎ.రాజా, అకాలీదళ్ ఎంపీ హరిసిమ్రత్ కౌర్ బాదల్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్, తృణమూల్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ, కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



తదితరులు మాట్లాడారు. ఇక బిల్లుకు అనుకూలంగా టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, బీజేపీ ఎంపీలు నిశికాంత్‌దుబే, ప్రతాప్ సారంగి, డీకే అరుణ, వైసీపీ ఎంపీలు మిథున్ రెడ్డి, గుమ్మా తనూజా రాణి, జేడీయూ ఎంపీ లలన్ సింగ్, కేంద్ర మంత్రులు కుమారస్వామి, అనుప్రియ పాటిల్, అన్నపూర్ణాదేవి తదితరులు ప్రసంగించారు. షెడ్యూలు ప్రకారం బిల్లులపై శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సభలో ఓటింగ్ జరగాల్సి ఉండగా.. దాన్ని వాయిదా వేశారు. ఆరు గంటలకు బిల్లులపై అమిత్ షా సమాధానం ఇస్తారని, ఆయన ప్రసంగం తర్వాత ఓటింగ్ జరుగుతుందని తెలిపారు. అమిత్ షా మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు ఆమోదిస్తామంటే బిల్లును గంటలో సవరించి.. అన్ని రాష్ట్రాలకూ 50 శాతం సీట్లు అధికంగా లభిస్తాయన్న వాక్యాన్ని చేరుస్తానని అప్పుడు చెప్పారు. "మహిళా కోటా/నారీశక్తి వందన్ అధినియమ్.. 2029లో అమలు కావాలంటే.. నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి. 50 శాతం సీట్ల పెంపుతో.. సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 23.76 శాతం నుంచి 23.87 శాతానికి పెరు గుతుంది. ఈ బిల్లును వ్యతిరేకించడానికి కారణం 50 శాతం సీట్ల పెంపు అంశం లేకపోవడమే అయితే.. సభాకార్యకలాపాలను ఒక్క గంటసేపు నిలిపివేయండి. దీనికి అధికారిక సవరణ తీసుకొస్తా. కానీ, వారు (ప్రతి పక్షం) ఈ బిల్లును ఆమోదిస్తామని మొదట హామీ ఇవ్వాలి" అని ఆయన పేర్కొన్నారు. కానీ, అందుకు ప్రతిపక్షాలు ససేమిరా అన్నా యి. "దాదాపు 11 సంవత్సరాల మా అనుభవాన్ని బట్టి.. మహిళను ప్రధాని చేస్తామంటూ లిఖిత పూర్వక హామీ ఇచ్చినా సరే, భారతీయ జనతాపార్టీని నమ్మే ప్రసక్తే లేదు"అఖిలేశ్ యాదవ్ స్పష్టం చేశారు.

## కూకట్‌పల్లిలో ట్రావెల్స్ బస్సు దగ్ధం

### డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ముప్పు


**హైదర్‌నగర్, ఏప్రిల్ 17 మీడియా టుడే**
కూకట్‌పల్లిలో ప్రమాదవశాత్తు ఓ ప్రైవేట్ ట్రావెల్స్ స్లీపర్ బస్సులో మంటలు చెలరేగాయి. శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో మెట్రో పిల్లర్ నంబరు 734 వద్ద దుర్గా మల్లేశ్వరి ప్రైవేట్ ట్రావెల్ బస్సులో (ఎన్ఎల్ 02 బీ 9955) మంటలు వచ్చాయి. గచ్చిబౌలి నుంచి పాలకొల్లు బయల్దేరిన బస్సు కొండాపూర్, మియాపూర్ మీదుగా కేపీహెచ్‌బీకి వచ్చినప్పుడు బస్సులో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో బస్సులో 18 మంది ప్రయాణికులు ఉన్నారు. డ్రైవర్ అప్రమత్తమై ప్రయాణికులను దించి వేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికులు సమాచారంతో అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు సమాచారం. కాగా ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగలేదని, బస్సు మెజారిటీ భాగం కాలిపోయిందని అగ్ని మాపక శాఖ అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను సంబంధిత శాఖ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# 30 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం సేకరించండి

### పాత బకాయిలు 1468కోట్లు విడుదల చేయండి

### పోషణ్ అభియాన్ పథకాన్ని పునఃప్రారంభించండి

### కేంద్రమంత్రి ప్రహ్లాద్‌కు సీఎం రేవంత్, ఉత్తమ్ వినతి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 : మీడియా టుడే**
ప్రస్తుత యాసంగి సీజన్‌లో తెలంగాణ నుంచి 30 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యాన్ని (బాయిల్డ్ రైస్‌ను) సేకరించాలని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఢిల్లీలో శుక్రవారం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీని కలిసి వినతిపత్రం సమర్పించారు. దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్‌కు డిమాండ్ ఉన్నందున సరఫరా పెంచాలని ఇటీవల కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధికారులు సూచించిన విషయాన్ని కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. తెలంగాణలో యాసంగి సీజన్‌లో 90లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ఈ ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలంగా ఉంటుందని చెప్పారు. ఈ నేపథ్యంలో యాసంగి పంటకు సంబంధించి మొత్తం 30 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం (5 శాతం నూకతో), 5 లక్షల టన్నుల ముడి బియ్యం (10శాతం నూకతో) సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. బాయిల్డ్ రైస్ సరఫరాకు సంబంధించిన ప్రతిపాదనకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కాగా, 2014 - 15 వర్షాకాలం సీజన్‌లో అదనపు లెవీ సేకరణకు సంబంధించిన రూ.1468కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కేంద్రమంత్రిని కోరారు. ధాన్యం సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు చెల్లింపులు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మీద ఉన్న ఒత్తిడిని గుర్తించి వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించేందుకు అమలు చేసిన పోషణ్ అభియాన్ పథకాన్ని ఇటీవల నిలిపివేశారని, దాన్ని వెంటనే పునః ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

## జమ్మికుంట ఎస్సైపై అత్యాచారం కేసు..

### తనపై అత్యాచారం చేశాడంటూ మహిళ ఫిర్యాదు

### ఇరువురికి ఫేస్‌బుక్‌లో పరిచయం

### సదరు ఎస్సైపై గతంలో పోక్సో కేసు !



**హనుమకొండ ఏప్రిల్ 17 మీడియా టుడే**
కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట పోలీసుస్టేషన్ ఎస్సై కదిరె శ్రీకాంత్‌పై అత్యాచారం కేసు నమోదైంది. ఓ మహిళ చేసిన ఫిర్యాదు మేరకు హనుమకొండ సుబేదారి పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి సుబేదారి సీఐ మేకల రంజిత్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జమ్మికుంట ఎస్సై శ్రీకాంత్‌కు సుబేదారి పోలీసు స్టేషన్ పరిధిలో నివసించే ఓ వివాహితతో ఏడాది క్రితం ఫేస్‌బుక్ ద్వారా పరిచయమైంది. గతేడాది మే నెలలో సదరు వివాహిత ఇంటికి వెళ్లిన ఎస్సై శ్రీకాంత్ ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అప్పట్నించి తరచూ ఫోన్లు చేస్తూ ఆ మహిళను వేధిస్తున్నాడు. దీనిపై ఈ నెల 15వ తేదీన బాధితురాలు చేసిన ఫిర్యాదు మేరకు కదిరె శ్రీకాంత్‌పై కేసు నమోదు చేశామని సీఐ రంజిత్‌కుమార్ పేర్కొన్నారు. ఎస్సై శ్రీకాంత్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని తెలిపారు. కాగా, సిరిసిల్ల జిల్లా కోనారావుపేటకు చెందిన కదిరె శ్రీకాంత్ 2014 ఎస్సైగా విధుల్లో చేరారు. గతంలో కరీంనగర్‌లో ఎస్సైగా పని చేసిన సమయంలో శ్రీకాంత్‌పై ఎల్ఎండీ ఇసుక విషయంలో ఓ కేసు, మరో పోక్సో కేసు నమోదు కావడంతో సస్పెన్షన్ గురైనట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక, ధర్మపురిలో ఎస్సైగా పనిచేస్తున్న క్రమంలో ఓ మహిళ విషయంలో కేసు నమోదు కాగా సస్పెన్షన్‌కు గురైనట్లు సమాచారం. ఈ విషయంలో బాధిత మహిళతో రాజీ కుదుర్చుకొని లక్షలు చెల్లించినట్లుగా ప్రచారం జరుగుతోంది. అంతేకాక, రాజకీయ నాయకులు అండదండలతో పలు సెటిల్‌మెంట్‌ల్లో శ్రీకాంత్ జోక్యం చేసుకోగా ఉన్నతాధికారులు మందలించారని, కానీ రాజకీయనాయకులు శ్రీకాంత్‌ను కాపాడారనే చర్చ కూడా ఉంది.

## పదేళ్లూ ప్రజల్లోకి పోలేదు

### అందుకే ఇప్పుడు కేటీఆర్ పాదయాత్ర: కవిత



**హైదరాబాద్, ఏప్రిల్ 17 మీడియా టుడే**
'పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ ప్రజల్లోకి పోలేదు... అందుకే ఇప్పుడు వారిని చూసేందుకు పాదయాత్ర చేస్తా అంటున్నాడు' అనుకుంటన్న అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అభిప్రాయపడ్డారు. తనకు ఏదైనా శని ఉంటే పోవడం కోసమే తాను వారణాసి వెళ్ళి పూజలు చేశానని తెలిపారు. తాను ప్రారంభించే పార్టీ విజయం సాధించాలని కోరుకున్నా అన్నారు. కొందరు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు తనను కలిశారని, వారి పేర్లు వెల్లడించనని తెలిపారు. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు కాబట్టే బీఆర్ఎ?సను టార్గెట్ చేశానని, ఇప్పుడు అధికార పార్టీపై మాట్లాడుతున్నానని ఆమె పేర్కొన్నారు. డీలిమిటేషన్‌తో మహిళా బిల్లును కలపడం వల్లే లోక్‌సభలో వీగిపోయిందని, ఈ అంశంలో మహిళలను బీజేపీ వంచించిందని కవిత మండిపడ్డారు. 2027 జనగణనలో ఓబీసీలను లెక్కించి, దాని ఆధారంగా మహిళా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ప్రతిపక్షాలు అడ్డుకుంటాయనే స్పష్టమైన అవగాహన ఉన్నప్పటికీ బీజేపీ కుట్రపూరితంగా రెండు బిల్లులను కలిపి పార్లమెంట్ ముందుకు తెచ్చిందన్నారు. తెలంగాణ, ఆంధ్ర ఆడబిడ్డలు బీజేపీ మోసాన్ని గుర్తించాలన్నారు. ఈనెల 25వ తేదీ కొత్త పార్టీ ఆవిర్భావం రోజున ఆమె తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన తర్వాత ఆవిర్భావ సమావేశానికి బయల్దేరనున్నారు.

# తెరుచుకున్న హోర్ముజ్

### నౌకల రవాణాకు పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటన

**టెహ్రాన్, ఏప్రిల్ 17: మీడియా టుడే**
ప్రపంచానికి ఇరాన్ శుభవార్త చెప్పింది. హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఇరాన్–అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతుండటం, అటు ఇజ్రాయెల్– లెబనాన్ మధ్య కూడా గురువారం కాల్పుల విరమణ ఒప్పందం కుదరటంతో హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'లెబనాన్‌లో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినందున వాణిజ్య నౌకల రాకపోకల కోసం హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నాం. కాల్పుల విరమణ కొనసాగినంతకాలం ఇది అమల్లో ఉంటుంది. ఇరాన్ నౌకాయాన విభాగం ఇప్పటికే సూచించిన మార్గంలో వాణిజ్య నౌకలు రాకపోకలు సాగించాలి' అని సూచించారు. ఈ ప్రకటన వచ్చిన వెంటనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. 'హోర్ముజ్ జలసంధిని ఇరాన్ ఇప్పుడే పూర్తిగా తెరిచింది. ఇక ఆ మార్గంలో నౌకలు స్వేచ్ఛగా వెళ్తాయి. ఇరాన్‌కు ధన్యవాదాలు' అని ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. అయితే, ఇరాన్ పోర్టుల నుంచి వచ్చే నౌకల నిర్బంధం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇరాన్‌కు చెందిన 19 నౌకలను శుక్రవారం తిప్పి పంపినట్లు అమెరికా నౌకాదళం ప్రకటించింది. హోర్ముజ్ జలసంధిని తెరవటాన్ని బ్రిటన్, ఫ్రాన్స్‌లు



స్వాగతించాయి. అయితే, అది శాశ్వతంగా తెరిచి ఉంచాలని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ డిమాండ్ చేశారు. పశ్చిమాసియా సంక్షోభంపై చర్చించేందుకు ప్యారి?సలో దాదాపు 50 దేశాల నేతలు శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం కీర్ స్టార్మర్ మాట్లాడుతూ.. హోర్ముజ్ జలసంధిని భేషరతుగా తెరిచి ఉంచాలని డిమాండ్ చేశారు. యుద్ధానికి ముగింపు పలికేందుకు పాకిస్థాన్‌లో అమెరికా–ఇరాన్ నేతల మధ్య జరిగిన చర్చలు విఫలమైన విషయం తెలిసిందే. త్వరలో రెండో దఫా చర్చలు ఉంటాయని ట్రంప్ ఇటీవల ప్రకటించారు.

# ఎస్‌టీల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించ వద్దు

## జాతీయ ఎస్.టి.కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్

**మహబూబ్ నగర్ జిల్లాలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం**

**లి??ఫిర్యాదులపై సమీక్ష,పరిష్కారం కు ఆదేశాలు**

**మహబూబ్ నగర్ రూరల్ మండలం లాల్యా నాయక్ తండా, హన్వాడ రాము నాయక్ తండా లలో పర్యటనలి**

**లి??తండాల్లో గ్రామ సభలు నిర్వహణ,సమస్యల పరిష్కారం కు ఆదేశాలు**







**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
అణగారిన వర్గాలైన ఎస్ టి.లకు ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర,రాష్ట్ర పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని, జాతీయ ఎస్.టి.కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అధికారులకు సూచించారు.శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా పర్యటనలో బాగంగా మహబూబ్ నగర్ రూరల్ మండలం లాల్యా నాయక్ తండా, హన్వాడ మండలం రాము నాయక్ తండాలను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన గ్రామ సభలలో పాల్గొన్నారు తండాల్లో పర్యటన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఎస్.టి కమిషన్ కోర్ట్ తో సమానం అని,పాస్ట్ ట్రాక్ కోర్ట్ లాగా పని చేస్తుందని ,సమస్య లను సమయ బద్దంగా పరిష్కారం చేస్తుందని తెలిపారు. ఎస్.టి కమిషన్ కార్యాలయం దక్షిణ భారత దేశంలో లేదని,త్వరలో హైదరాబాద్ లో కార్యాలయం ఓపెన్ చేస్తుందని అన్నారు. జిల్లాలో గ్రీవెన్స్ సెల్ ద్వారా సమస్యలు పరిష్కారం కు చర్యలు తీసుకోవాలని,ఆన్ లైన్ చేసి ఫిర్యాదులు పరిష్కరించాలని సూచన చేశారు. ఎస్.టి.లు తమ సమస్య పరిష్కారం కాకుంటే ఎస్.టి. కమిషన్ కు ఆన్ లైన్ లో,మెయిల్ ద్వారా దరఖాస్తు, ఫిర్యాదు చేసుకుంటే సంబంధిత ఉన్నతాధికారులను పిలిపించి పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. జాతీయ ఎస్.టి.కమిషన్ లో 5 గురు సభ్యులకు గాను 4 గురు సభ్యులు ఉన్నారని తెలిపారు. ఎస్.టి.లకు సంబంధించిన సమస్యలు,పరిపాలన పరంగా పరిష్కారం కావలసిన సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అటువంటి శాఖల అధికారులపై చర్యలు కూడా తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎస్.సి ల కు సంబంధించిన ఎటువంటి సమస్యల నైనా అధికారులు నిర్లక్షం లేకుండా తమ పరిధిలో సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు సమావేశం లో గిరిజన సంక్షేమం,విద్య,వైద్యం,ఎస్.టి.లపై అత్యాచార కేసులు,పరిహారం,అటవీ భూములు, ఫిర్యాదు దారులు కమిషన్ కు ఇచ్చిన ఫిర్యాదుల పై సమావేశంలో చర్చించి సూచనలు చేశారు.కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ కింద పెళ్లి చేసుకున్న ఆడ బిడ్డలకు ఆర్థిక సహాయం జాప్యం కావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. పి.ఎం. జన్ మన్ కింద చెంచులకు జిల్లాలో మంజూరి జరిగి పూర్తి అయిన ఇండ్లను లబ్ధిదారులకు అప్పగించాలని ఆదేశించారు. యార్లోని పల్లి లో లబ్ధిదారునికి పూర్తి అయిన ఇల్లు వెంటనే 10 రోజుల్లో అందించాలని అన్నారు జిల్లాలో పి.ఎం. జన్ మన్ కింద చెంచులకు మంజూరు అయిన 256 ఇండ్లు వెంటనే మొదలు పెట్టాలని,కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్నట్లు,గృహ నిర్మాణ అధికారులు అలక్ష్యం లేకుండా వేగవంతం చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ కింద 42 రోడ్డు పనులు 2022 లో మంజూరి జరిగి 22 పురోగతి లో ,19 టెండర్ స్టేజ్ లో ,3 పూర్తి అయినట్లు అధికారులు వివరించారు. రోడ్డు పనులు గిరిజన శాఖ ఇంజనీరింగ్,ఆర్‌డబి,పంచాయతీ రాజ్ శాఖల అధికారులు త్వరగా పూర్తి చేయాలని,కాంట్రాక్టర్ లకు బిల్లులు చెల్లించాలని అన్నారు. అటవీ శాఖ ద్వారా 175 ఎకరాలు ఆర్.ఓ. ఎఫ్ ఆర్ కింద 106 క్లెయిమ్ లు రాగా మొదటి దశలో 89 మందికి,రెండవ దశ లో 19 మందికి పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. అటవీ భూముల వివాదాలు సంబంధించి అటవీ,రెవెన్యూ శాఖలు సంయుక్తంగా కలిసి పరిష్కారం చేయాలని అన్నారు. మహబూబ్ నగర్ ఏనుగొండ లో దళితులు కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూముల్లో అటవీ శాఖ చెట్లు పెంచుతున్నారని దళిత నాయకులు సమావేశం లో ప్రస్తావించగా 15 రోజుల్లో అటవీ,రెవెన్యూ శాఖల అధికారులు జాయింట్ సర్వే చేపట్టాలని కమిషన్ సభ్యులు ఆదేశించారు. జిల్లాలో మొబైల్ సిగ్నల్ లేని చోట టవర్ లు ఏర్పాటు చేసేందుకు బి.ఎస్. ఎన్ ఎల్ అధికారులు సర్వే చేసి రిపోర్ట్ అందించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్ని డెలివరీ లు జరుగుతున్నాయి, ఇందులో సాధారణ డెలివరీ లు ఎన్ని, సి జెరియన్ లు ఎన్ని వివరాలు అడిగారు.అదే విధంగా గత 5 సంవత్సరాలుగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎన్ని సాధారణ డెలివరీ లు, సీ జెరియన్ లు ఎన్ని,ఇందులో మాతృ,శిశు మరణాలు ఎన్ని నివేదిక అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ప్రైవేటు ఆసుపత్రులను జిల్లా వైద్య అధికారి రెగ్యులర్ గా తనిఖీ చేయాలని ఆదేశించారు. హన్వాడ మండలం రాము నాయక్ తండా లో గత 7 సంవత్సరం ల నుండి ఆశా వర్కర్ లేరని గ్రామంలో తెలిపారని,ఈ విషయం వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఎస్.టి.లపై అత్యాచార కేసుల్లో కేసు నమోదు జరిగిన వెంటనే పరిహారం 25 వేలు అందించాలని,కేసు తీవ్రత ననుసరించి బాధితులకు రాజ్యాంగ పరంగా కల్పించిన పరిహారం జాప్యం లేకుండా అందించాలని కలెక్టర్ కు సంచించారు. జిల్లాలో భూ సర్వే పెండింగ్ వెంటనే పూర్తి చేయాలని ఆయన సర్వే ఏ డి. ని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తామాట్లాడుతూ జాతీయా ఎస్.టి.కమిషన్ సభ్యులు సూచించిన సలహాలు,సూచనలు ప్రకారం సమస్యలు పరిష్కారం చేస్తామని సూచించారు.సమావేశం లో ఎస్.పి.డి జానకి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ,జాతీయ ఎస్.టి. కమిషన్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు. లాల్యా నాయక్ తండా,రాము నాయక్ తండా లలో ఎస్. టీ కమిషన్ సభ్యులు పర్యటన,గ్రామ సభల నిర్వహణజిల్లా లో మహబూబ్ నగర్ రూరల్ మండలం,లాల్యా నాయక్ తండా, హన్వాడ మండలంరాము నాయక్ తండా లలో ఎస్. టీ కమిషన్ సభ్యులు పర్యటించి,గ్రామ సభల నిర్వహించి ప్రజల సమస్యలు విని అధికారులకు సూచనలు చేశారు.లాల్యా నాయక్ తండా లో రోడ్డు పనులు గత 20 సంవత్సరాలుగా కావటం లేదని సర్పంచ్ ప్రతాప్ నాయక్ తెలుపగా రోడ్డు పనులు మొదలు పెట్టి పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దూరంగా ఉందని తెలుపగా జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం ఉంటే పాఠశాల నిర్మాణం కు ప్రతిపాదన లు పంపిస్తానని తెలిపారు.గ్రామం లో రేషన్ దుకాణం ఒకటి ఉండగా మరొక దుకాణం కావాలని గ్రామ ప్రజలు అడిగారు. మిషన్ భగీరథ త్రాగు నీరు సరఫరా లో సమస్యలు తెలిపారు లాల్యా నాయక్ తండా ,రాము నాయక్ తండా గ్రామాల్లో మంచి నీరు సమస్య పరిష్కారం కు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఇంట్రా ఈ ఈ జయా బాయి ని ఆదేశించారు. మైసమ్మ దేవాలయం నుండి రాము నాయక్ తండా కురోడ్డు బాగు చేయాలని అన్నారు. జిల్లా అటవీ అధికారి సత్య నారాయణ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం లో అటవీ భూమికి బదులుగా పరిహారంగా భూమి గుర్తించినట్లు ,ప్రతి పాధనలు పంపిస్తామని తెలిపారు.భూ సేకరణ సమస్యలు ఆర్.డి.ఓ పరిష్కారం చేయాలని ఆర్.డి.ఓ ను ఆదేశించారు.విద్యుత్ లూజ్ వైర్లు,ట్రాన్స్ ఫారం ఏర్పాటు,విద్యుత్ స్తంభాల తొలగింపు కు చర్యలు తీసుకోవాలని ఎస్. ఈ.ట్రాన్స్ కో ఆదేశించారు. రాము నాయక్ తండా,సమీప తండా లలో అటవీ శాఖ ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలు ప్రజలు ప్రస్తావించారు.అటవీ శాఖ అధికారి తగు చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు. దొర్రి తండా లో ఎస్.టి.లు సాగు చేసుకుంటున్న వారికి పట్టా లు ఇవ్వాలని సర్పంచ్ కోరారు. చెట్లను పెంచాలని,పర్యావరణం తోనే మానవ మనుగడ ముడి పడి ఉందని ఆయన అన్నారు. పర్యటనలో ఆయన వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్,డి.ఆర్.డి.ఓ నర్సింహులు,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,లాల్యా నాయక్ తండా సర్పంచ్ ప్రతాప్ నాయక్,రాము నాయక్ తండా సర్పంచ్ జ్యోతమ్మ,మండల,గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ల కు సర్పంచులు ఉప సర్పంచ్లకు సన్మానం



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు, సర్పంచులకు ఉప సర్పంచులకు శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ కౌన్సిల్ కార్యాలయంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన నూతనంగా ఇటీవల ఎన్నికైన గౌడ కులస్తులైన ప్రజాప్రతినిధులు గా ఎన్నికైన సందర్భంగా గౌడ కులస్తుల ఐక్యతతో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, 22 వ వార్డు కౌన్సిలర్ బుర్ర రమాదేవి సదానందం గౌడ్, లతోపాటు జిల్లాలోని మండలాలలో నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచులు ఉపసర్పంచులకు శాలువాలతో ఘనంగా సన్మానించినారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, భూపాలపల్లి మాజీ జెడ్పిటిసి కంకట్ రాజ్ వీర్ గౌడ్ హాజరైనారు. అనంతరం ఏర్పాటు చేసిన గౌడ ప్రజా ప్రతినిధుల కు ఘనంగా సన్మానించినారు. అనంతరం గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల ఐక్యత భావంతో ఏకంగా ఉంటే ఏ పదవి నైనా సాధించవచ్చని ఆయన ఈ సందర్భంగా అన్నారు. మాజీ జెడ్పిటిసి రాజ్ వీర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఐక్యత భావంతో మంచి మనసుతో ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తే పని చేస్తే పదవులు వాటికి అవే వస్తాయని, అందుకు ప్రతి ఒక్కరూ తమ కుల సంఘాలను బలోపేతం చేసుకొని పదవులు సాధించుకోవాలన్నారు. జిల్లాలో నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామాల అభివృద్ధి కోసం సక్రమంగా పనిచేస్తే వారి మంచితనాన్ని గుర్తించి పదవులు కట్టబెడతారని ఆయన ఈ సందర్భముగా సభాముఖంగా అన్నారు. సర్పంచులకు ఉప సర్పంచులకు శాలువాలతో ఘనంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటా రాజబాబు గౌడ్, మాజీ జెడ్ పి టి సి రాజావీర్ గౌడ్ గౌడులను శాలువాలతో సత్కరించి అభినందించినారు. శ్రీపతి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ తాను ఉద్యోగం చేసుకుంటూ గౌడుల ఆశయ సాధన కోసం పనిచేస్తున్నానన్నారు. గౌడులు ఐక్యతతో ఉండి పని చేస్తే మరెన్నో పదవులు గౌడలకు వస్తాయని గౌడుల ఐక్యత వర్ధిల్లాలని, గౌడ సమస్యలపై పోరాడాలని, పోరాడితే సాధించనిది ఏమీ లేదని ఆయన ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ తిరుపతి గౌడ్, బూర రమేష్ గౌడ్, పెద్దాపురం సర్పంచ్ ధన్వాడ సర్పంచ్ పలువురి సర్పంచులతో పాటు ఉపసర్పంచులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డికి ఐజేయు జయశంకర్ భూపాలపల్లి శాఖ ఘన సన్మానం

**టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షకార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్ శామంతుల శ్యాం**



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డిని గురువారం కలిసి రెండవసారి మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా శాలువాతో సత్కరించారు.టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు వీర హత్ హలి ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రిడేషన్ ప్రక్రియను వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని, జర్నలిస్టులు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.గతంతో పోలిస్తే ప్రస్తుతం అధిక సంఖ్యలో అక్రిడి టేషన్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.జర్నలిస్టుల సంక్షేమం,మీడియా రంగ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలను క్యాతం సతీష్ కుమార్ అభినందించారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు, ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## నస్తూరుపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17**
జయశంకర్ జిల్లాలోని కాటారం మండలం నస్తూరుపల్లి గ్రామంలో ఈ నెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పరిశీలించారు. సభ ప్రాంగణాన్ని సందర్శించిన కలెక్టర్ వేదిక ఏర్పాట్లు, ప్రాంగణ అభివృద్ధి, లైటింగ్, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సంబంధిత ఇన్‌చార్జిలకు మరియు అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేస్తూ, అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, తహసీల్దార్ నాగరాజు, ఎంపిఓ వీరస్వామి, విద్యుత్తు డిఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిజిఈ జేఏసీ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిరసన ప్రదర్శన

**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17**



భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఐడిఓసి. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మిక, పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు జిల్లాలోమధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ముందుగా ఈరోజు ఉదయం నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై మధ్యాహ్న భోజన విరామ సమయంలోకార్యాలయావరణలో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ బూరుగు రవికుమార్ మాట్లాడుతూ 30 నెలలు దాటినా ఇంతవరకు పీఆర్సీ ఇవ్వలేదని, ఉద్యోగులకు ఎంప్లేయ్స్ హెల్త్ స్కీంను వెంటనే మంజూరు చేయాలని, నెలకు 1500 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జేఏసీ కన్వీనర్ శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ ఓపీఎస్ బదులు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ శు భాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకి రావలసిన ఆర్థిక ప్రయోజనాలన్నీ కూడా ఎంతో కాలం నుండి పెండింగ్లో ఉన్నాయని వీటన్నిటిని తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతా ఉపాధ్యాయ ఉద్యోగులకు రావాల్సిన పిఆర్సి రిపోర్టులు వెంటనే తెప్పించుకొని జూన్ రెండవ తేదీ నుండి అమలు చేయాలని కోరారు.సీపీఎస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దిల్షాద్ మాట్లాడుతూ ఎంతోకాలంగా సిపిఎస్ రద్దు కొరకు ఎదురుచూస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకువెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు.జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామ్మోహన్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పెన్షనర్లకు సంబంధించిన పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని పెన్షనర్ల సంఘ నాయకులు ఐలయ్య, డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఇవ్వాల్సిన హెల్త్ కార్డులను వెంటనే అమలు జరపాలని మధుసూదన్, శ్రీనివాస్ కోరారు. నేడు ఉపాధ్యాయ ఉద్యోగులు ఎంతో కాలంగా తమ పిఎఫ్ అకౌంట్లలో దాచుకున్న సొమ్ము కూడా ఇవ్వకుండా సంవత్సరాలు కాలయాపన చేస్తున్నారని ఇది సరైనది కాదని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సభ్య సంఘాల నాయకులు జిల్లా అధికారుల పక్షాన డీఈవో, టీఎస్ యుటిఎఫ్ నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క తిరుపతి , పిఆర్టియు టీఎస్ నుండి కిరణ్కుమార్ పిఆర్టియు టీజీ నుండి శ్రీనివాస్ సిపిఎస్ నుండి భార్గవ్ ట్రెస్సా నుండి శ్రీనివాస్,అహ్మద్ , టిజిఓ పక్షాన డీఆర్ మధుసూదన్, శ్రీనివాసరావు, డ్రైవర్ల సంఘం నుండి శ్రీనివాస్, గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ పక్షానరవీందర్ రెడ్డి పెన్షనర్ల సంఘంనుండి సింగ్ , నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం శంకర్, విజయ్ టీఎన్జీఓ మహిళా ప్రతినిధులు, శ్రీదేవి, సరోజ రాణి ,ఉష, టీఎన్జీఓ నుండి షఫీసర్కార్ సురేందర్ రెడ్డి వంశీ మురళీధర్ రెడ్డి అన్వర్ బేగ్ రాజ్కుమార్ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవోల సంఘం నుండి శ్రీనివాస్ , సేవానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జీతం అనేది బిక్ష కాదు మా హక్కు

**దాదాపు 13 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి**

**పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి..**

**పెన్షన్ అందక దాదాపు 50 నుండి 50 మంది వరకు మరణించారు..**






రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ ఉద్యోగ జేఏసీ పిలుపుమేరకు పెన్షనర్ల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్లో ఉపాధ్యాయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఉద్యోగ జేఏసీ నాయకులు మాట్లాడుతూఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి..అని కోరుతూ ఉపాధ్యాయ ఉద్యోగులు మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లా కలెక్టరేట్లో నిరసన తెలిపారు...రావాల్సిన పిఆర్సి మూడు నెలల కాలంగా పూర్తయిన రావడం లేదు.రిపోర్టు వెంటనే తెప్పించుకొని జూన్ రెండో తారీకు లోపల అమలు చేయాలి..రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగుల యొక్క పెండింగ్ బిల్లులు సుమారు 13 వేల కోట్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలి..కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి..2004 సంవత్సరం సెప్టెంబర్ ఒకటి కన్నా ముందు నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.పెన్షన్ రాక రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 నుండి 60మంది వరకు మరణించారు.2024 మార్చి నుండిరిటైర్డ్ ఉద్యోగుల బకాయి దాదాపు పదివేల కోట్లు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి..సమస్యల పరిష్కారానికి ఎంతవరకైనా పోరాడుతాం.. .అని వారు అన్నారు

# 7 వ డివిజన్ టేకులపల్లి లో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**చెక్కుల పంపిణీ చేసిన నగర మేయర్ పునుకొల్లు నీరజ**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ఖమ్మం 7 వ డివిజన్ కార్పొరేషన్ పరిధి టేకులపల్లి లో నగర మేయర్ పునుకొల్లు నీరజ ఏడుగురుకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. 1) బొల్లెపోగు మణి, 2) మరి గల గురమ్మ, 3) ఈనిక చుక్కమ్మ, 4) గోడ్డుగొర్రల నాగమణి,5) దొంగల ఇందిరా, 6) నాంపల్లి కృష్ణకుమారి, 7) పాముల గురమ్మ, కు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఈ సందర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆడపిల్లల పెళ్లిళ్లు చేసే పేద తల్లిదండ్రులకు ఒక లక్ష 116 రూపాయలు ఎంతో సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 7 వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, పొదిల బిక్షం, పొదిల పాపారావు, చింతల ఉపేందర్, పొదిల కృష్ణ పాపారావు, కొప్పెర లక్ష్మీనారాయణ, నాశ బోయిన నరేష్, తేజవత్ సక్రు నాయక్, పేరం ప్రదీప్, చింతల నాగరాజు, ఎస్కే చాందిని, గొడుగు రమాదేవి, పానుగట్టి వెంకటరెడ్డి, చింతల రామాంజనేయులు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ విప్లవ కుమార్, తదితరు పెద్దలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు అర్థిక సహాయం

**వలిగొండ ఏప్రిల్ 17**





మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్టల కుమార్ తండ్రి పిట్టల సోమయ్య మరణించడంతో అతని పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యుని పరామర్శించి,5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు తదుపరి అదే గ్రామానికి చెందిన చెవుల నరసింహ చెన్నైలో గుండెపోటుతో మృతి చెందగా అతని ప్రార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి మండలంలో ని అన్ని గ్రామాలలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న మనసున్న మారాజు అని గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ జె ఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు యువకులు మహిళలు పాల్గొన్నారు

# జగిత్యాలలో భూ బకాసురులు

**మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి..**

**ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు తీసుకొని అక్రమ రిజిస్ట్రేషన్లు**

**ఇంటి నెంబర్ కేటాయించడంతోపాటు నాలుగు సంవత్సరాలుగా ఇంటి పన్ను కూడా వసూలు**



**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 17..**

జగిత్యాల పట్టణం భు మాఫియాకు కేంద్ర బిందువుగా మారుతుంది.. గతంలో ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు కేటాయించిన మున్సిపల్ కార్యాలయ అధికారులు మళ్ళీ అలాంటి స్థలాలకే ఇంటి నెంబర్లు కేటాయించడం వలన మరో అమాయకుల భూమికబ్జాకు గురైంది.. అధికారులు మారిన, ప్రజా ప్రతినిధులు మారిన మున్సిపల్ కార్యాలయం పనితీరు మాత్రం మారడం లేదు అనడానికి మరో నిదర్శనం..వివరాల్లోకి వెళితే జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన కోరేపు గంగారం నాలుగు దశాబ్దాల క్రితం పట్టణంకృష్ణ నగర్ లోగల సర్వేనెంబర్ 414 లో ముష్కరి లక్ష్మణ్ కు చెందిన 4 గుంటల భూమిని1980 జూన్ 4 కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు.. అందులో నుండి రెండు గుంటల భూమి తన చెల్లెలు అయినా ఎనుగంటి సత్యవతికి గిఫ్ట్ డిడి ద్వారా రిజిస్ట్రేషన్ చేశారు.. సత్యవతి ఈమధ్య ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టింది.. అయితే ఈమధ్య కొందరు వ్యక్తులు వచ్చి గంగారంకు సంబంధించిన స్థలం తమదేనని తమ కొనుగోలు చేశామని చెప్పడంతో ఆయన షాక్ గురయ్యాడు..46 సంవత్సరాల క్రితం తాను కొనుగోలు చేసిన భూమి ఎవరికి విక్రయించలేదని ఎలా ఇతరులపై రిజిస్ట్రేషన్ జరిగిందో తెలుసుకోవాలని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విచారించగా అసలు నిజాలు బయటకు వచ్చాయి..ఈ ఏడాది జనవరి 9న ముష్కరి సురేష్ సర్వేనెంబర్ 414 లో షెడ్డుతో ఉన్న144 గజాల స్థలాన్ని కుసుమ వినయ్ కి రిజిస్ట్రేషన్ చేసినట్టు తెలిసింది.. ఈ రిజిస్ట్రేషన్ లో బొమ్మ కంటి నాగరాజు, బోరుగళ్ల గంగారం సాక్షులు గా ఉన్నారు..ఈ రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని లోతుగా విచారిస్తే144 గజాల స్థలంలో ఒక షెడ్డు ఉన్నట్టు దానికి 1-2-285/ఎ నెంబర్ కేటాయించి మున్సిపల్ అసైన్మెంట్ నెంబర్1101025284 గా పేర్కొన్నారు.. వీటిని ఆధారంగా చేసుకొని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.. మళ్లీ నెలరోజుల తర్వాత ఇంటి నెంబర్, అసైన్మెంట్ నెంబర్ తప్పుగా నమోదయిందని రెక్టిఫికేషన్ చేయించారు.. అందులో హౌస్ నెంబర్11కే ఆర్ 002గా మార్చి వెరిఫికేషన్ పూర్తి చేయించారు.. ఈ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ఆధారంగా బాధితుడు మున్సిపల్ కార్యాలయంలో లోతుగా పరిశీలిస్తే విస్తు పోయే నిజాలు వెలుగు చూసాయి.. ఈ ఏడాది జనవరి 9న రిజిస్ట్రేషన్ చేయించినప్పుడు చూపించిన హౌస్ నెంబర్ మహాలక్ష్మి నగర్లో గల డి. రాజశేఖర్ యజమానిగా చూపిస్తుంది. అసైన్మెంట్ నెంబర్110100కి 657 గా ఉంది..ఫిబ్రవరి 10న ఉన్న రెక్టిఫికేషన్ నెంబర్ అసలు రికార్డులోనే లేదు..అంతే కాకుండా గంగారాం సంబంధించిన స్థలం కృష్ణ నగర్ లో ఉండగా మున్సిపల్ వారు కేటాయించిన ఇంటి నెంబర్ మహాలక్ష్మి నగర్లో ఉండడం గమనించాల్సిన విషయం..అన్నింటి కన్నా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే లేని ఇంటికి నెంబర్ కేటాయించి.గత 4 సంవత్సరాలు గా ఇంటి పన్ను కూడా మున్సిపల్ వారు వసూలు చేస్తున్నారు.. వాస్తవం గా వున్న ఇళ్లకు మాత్రం ఇంటి పన్ను వసూలు చేయడం లో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కొట్టచి నట్టు కనపడుతుంది..దాని ఫోటోను రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కు జత చేయడం మొత్తానికి ఈ వ్యవహారం ఎన్నో అనుమానాలకు బలాన్ని చేకూరుస్తుంది.. మున్సిపల్ కార్యాలయ నిబంధనల ప్రకారం కొత్త ఇంటికి నెంబర్ కేటాయించాలన్న, మార్చాలన్న పరిశీలించిన తర్వాతనే కేటాయించాలి.. అవేమీ పట్టించుకోకుండా ఇంటి నెంబర్ కేటాయించడం వెనక ఎవరి ప్రమేయం ఉంది..? అంతేకాకుండా రిజిస్ట్రేషన్ చేయిస్తున్నప్పుడు సంబంధిత ఆస్తి యొక్క ప్రస్తుత స్థితిని నిర్ధారించుకోవాల్సిన బాధ్యత కూడా సబ్ రిజిస్టర్ కు ఉంటుంది.. అందుకు ఆ ఇంటికి సంబంధించిన మున్సిపల్, విద్యుత్ బిల్లులను పరిశీలించుకోవాలి.. కానీ ఇవిమి పట్టించుకోకుండా ఎలా రిజిస్ట్రేషన్ చేశారని శేష ప్రశ్న గా మిగిలిపోయింది.. 46 సంవత్సరాలుగా డాక్యుమెంట్లు బాధితుడి వద్ద ఉన్నా కూడా ఎలా రిజిస్ట్రేషన్ చేశారని ఇది కచ్చితంగా మున్సిపల్ మరియు సబ్ రిజిస్టర్ అధికారుల వైఫల్యం అని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరే గంగారం మరియు పట్టణవాసులు కోరుతున్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం

**రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్**

**ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరిసిల్లలో అరైవ్.. అలైవ్ కార్యక్రమం**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**

**డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం, సీపీఆర్ ప్రథమ చికిత్స పై శిక్షణ, అవగాహన**





**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 17**

వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్ పేర్కొన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ,రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు వారోత్సవాల సందర్భంగా అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో జిల్లాలోని ఆర్టీసీ, విద్యాసంస్థలు, ఆటో, మున్సిపల్, ఇతర వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం, సీపీఆర్ ప్రథమ చికిత్సపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు.ఈసందర్భంగా రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్ మాట్లాడుతూ..ప్రమాదాలు జరిగినప్పుడు ముందుగా స్పందించి ప్రాణాలు కాపాడేది వాహనాల డ్రైవర్లేనని తెలిపారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనల మేరకు మాత్రమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,అలాగే విద్యార్థుల రవాణాలో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు 'రహవీర్' పథకం కింద ప్రమాదం జరిగిన గంటలోపు బాధితులను సమీప ప్రధాన రహదారుల వెండి ఉన్న ఆసుపత్రులకు తరలిస్తే వారికి వారం రోజులపాటు ఉచిత చికిత్స అందిస్తూ.. రూ.1,50,000 వరకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుందని వివరించారు. ప్రమాద సమయంలో భయపడకుండా బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి 'రహవీర్' పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం ఇస్తామని తెలిపారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపవద్దని, ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు తెలంగాణలో రోజుకు సుమారు 70 రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్నాయని అందులో 20 వరకు మరణాలు జరుగుతున్నాయని వెల్లడించారు.ఓవర్ స్పీడ్, తప్పుగా ఓవర్ టేకింగ్ చేయడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వాహనాలు 80 కిమీ వేగ పరిమితి లోపలే నడపాలని ముఖ్యంగా ప్రధాన రహదారులపై ఉన్న స్పీడ్ సైన్ బోర్డులను పాటించాలని సూచించారు. సీట్ బెల్ట్ ధరించకపోవడం, హెల్మెట్ పెట్టుకోకపోవడం వలన ప్రమాదాల తీవ్రత పెరుగుతోందని హెచ్చరించారు. లి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. దేశంలో గత ఏడాది 4,70,000 ప్రమాదాలు జరిగాయని, దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. యుద్ధాలు, వ్యాధుల ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు జరగడం లేదని, రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని పేర్కొన్నారు. తమ కుటుంబ, పిల్లల బాధ్యతను గుర్తు పెట్టుకొని జాగ్రతగా వెళ్లాలని పేర్కొన్నారు. ప్రతి నెలా రోడ్డు సేఫ్టీ కమిటి మీటింగ్ ఆర్అండ్ బీ,పీఆర్,పోలీస్,రవాణా శాఖా,ఆర్టీసీ అధికారులతో సమావేశం పెడుతున్నామని బ్లాక్ స్పాట్స్ గుర్తింపు నివారణ చర్యలు,సైన్ బోర్డ్స్ ఏర్పాటు తదితర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు రోడ్డు ప్రమాదాలు పూర్తిగా తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. స్కూల్ ఆటోలు బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను తరలించవద్దని స్పష్టం చేశారు. డ్రైవర్లకు కంటి పరీక్షలతో ఎంతో మేలని, వైద్యుల సూచన మేరకు కంటి అద్దాలు వాడాలని సూచించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ...ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు. జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అలాగే జిల్లాలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో రోడ్ సేఫ్టీ కమిటి ఆధ్వర్యంలో జిల్లాలో 08 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగింది. కొదురుపాక బ్రిడ్జ్ చౌరస్తా, నందికమాన్ చౌరస్తా, వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ చౌరస్తా,సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా, పెద్దూర్,ఎల్లారెడ్డిపేట హెచ్పి పెట్రోల్ బాంక్ వద్ద, తంగళ్ళపల్లి పద్మనగర్,, సారంపల్లి లుగా గుర్తించడం జరిగిందని ఆయా ప్రాంతాల్లో జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందని వాహనాదాహరులు జాగ్రత్తగా వెళ్లాలన్నారు. జిల్లాలో వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు ఇతర కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఒకవేళ నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, మేజర్లకే జాగ్రత్తలు చెపుతూ వాహనాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. అనంతరం వాహనాల డ్రైవర్లతో కలసి రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, తహసీల్దార్ మహేష్ కుమార్, సీ.ఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,మధుకర్,ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, సురేష్,ఎస్.ఐ లు, పోలీస్, రవాణా శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఐడీఓసీలో నల్ల బ్యాడ్జీల తో ఉద్యోగుల భారీ నిరసన

**పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి - టీజీఈజేఏసీ డిమాండ్**

**ఉద్యోగుల ఐక్యతకు ఖమ్మం వేదిక-ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం**






**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) ఆవరణలో ఈ రోజు మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సంయుక్త వేదిక టీజీఈజేఏసీ (టీజీఈ జేఏసీ) ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసిన నేపథ్యంలో, ప్రభుత్వ దృష్టికి ఉద్యోగుల ఆవేదనను తెలియజేసేందుకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా టీజీఈజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలపై పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు సరైన స్పందన రాకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలోని సుమారు 15.25 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ పరిపాలన సమర్థవంతంగా సాగాలంటే ఉద్యోగుల సంక్షేమం అత్యంత కీలకమని, ఉద్యోగులు ప్రభుత్వ అభివృద్ధికి ప్రధాన భాగస్వాములని పేర్కొన్నారు. ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి సరైంది కాదని, సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లుపెండింగ్‌లో ఉన్న పీఆర్సీ (పి ఆర్ సి) వెంటనే ప్రకటించి అమలు చేయాలి.పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు విడుదల చేయాలి.సీపీఎస్ (సిపిఎస్) రద్దు చేసి ఓపీఎస్ (ఓ పి ఎస్) అమలు చేయాలి.ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్యం అందేలా ఈహెచ్ఎస్ / ఆరోగ్య కార్డుల సమస్యలు పరిష్కరించాలి.ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, అలాంటి ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని, న్యాయమైన హక్కుల సాధన వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ రోజు ఖమ్మంలో జరిగిన నిరసన కార్యక్రమానికి ఉద్యోగుల నుంచి వచ్చిన విశేష స్పందన రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి సందేశమని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగుల ఐక్యతే తమ బలం అని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఈ సందర్భంగా ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ శ్రీజ కి టీజీఈజేఏసీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు భారీ సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈరోజు జరిగిన నిరసన కార్యక్రమం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం తో పాటు ఖమ్మం ఆర్ డి ఓ ఆఫీస్ సత్తుపల్లి కల్లూరు ఆర్డిఓ ఆఫీస్ ముందు అన్ని మండల కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఉద్యోగులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఉద్యోగుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజేష్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, అధ్యక్షులు పారుపల్లి నాగేశ్వరరావు, ఎస్.కె రంజాన్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంగళరావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి తాళ్లూరి వేణు పి.ఆర్.టి.యు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, ఎస్జీపిఏటి అధ్యక్షులు పరిస పుల్లయ్య, వెంకటపతి రాజు టిఎస్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, టీజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎస్జీవోస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జైపాల్, నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, డాక్టర్ విజయ్ కుమార్, కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న , అస్లాం ఖాన్, పెద్దినేని రాధాకృష్ణ ఏలూరి హరికృష్ణ కోణార్ ,బిక్కు, వెంకటరమణ, కోడి లింగయ్య, రమణ యాదవ్, ఎర్ర రమేష్, లలిత కుమారి, విజయ, మృదుల, రాధికా రెడ్డి,కోటపాటి రుక్మారావు, దిలీప్ కుమార్, శంకర్, విక్కిరాల శ్రీనివాస్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ తేజస్వి సూర్యని భర్తరఫ్ చెయ్యాలి

**తెలంగాణ వాది, ఉద్యమకారుడు, కళాకారుడు ప్రదీప్ కుమార్.**



**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 17**

జగిత్యాల : రాజకీయాల మధ్యలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను అపహాస్యం చేసేలా వ్యాఖ్యలు చేసిన ఎంపీ తేజస్వి సూర్య ను పదవి నుంచి తక్షణమే భర్తరఫ్ చెయ్యాలని తెలంగాణవాది, ఉద్యమకారుడు, జానపద కలకారుడు అలుగునూరి ఏ మోరపల్లి ప్రదీప్ కుమార్ భారత ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమాజం, తెలంగాణా తల్లీ క్షోబించేలా ఒక ఎంపీ స్థాయిలో ఉన్న వ్యక్తి వ్యాఖ్యలు చేయడం విచారకరం అన్నారు. దేశ భవిష్యత్, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కొరకు పాటుపడే ప్రజాప్రతినిధుల సభలో ఇలాంటి అజ్ఞని ఉండడం దురదృష్టకరం అన్నారు. 1200 మంది ఆత్మబలిదానాలు, నాలుగు కోట్ల తెలంగాణా సమాజం ఏకతాటిపైకి వచ్చి పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రాన్ని భారత్ - పాక్ విభజనతో పోల్చడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. స్వయం పాలనలో పదేళ్లు గడిచి, దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిన తెలంగాణా రాష్ట్రంపై ఇంకా అక్కసు వెళ్ళగక్కడం వెనుక అంతర్యం ఏంటని ప్రశ్నించారు. తేజస్వి సూర్య తక్షణమే తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని, ఉద్దేశ పూర్వకంగా వ్యాఖ్యలు చేసి, వక్రీకరించారని బుకయించడం సరికాదన్నారు. ఆయనను తక్షణమే ఎంపీ పదవి నుంచి భర్తరఫ్ చేయడంతో పాటుగా, విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసినందుకు గాను ఆయన్ని భవిష్యత్ లో ఏ పదవికి పోటీ చేయకుండా అనర్హత వెయ్యాలని భారత ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై గానీ, తెలంగాణ సమాజం పై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

# వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కరపత్రం ఆవిష్కరణ

**వలిగొండ ఏప్రిల్ 17 మీడియా టుడే**



మండల కేంద్రంలో తొలితరం స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సర్వ సైన్యాధిపతి చరిత్రలో గర్వించదగ్గ సహాసి వడ్డే ఓబన్న దేశం కోసం ప్రాణాలు వదిలిన సైన్యాధిపతిగా వడ్డెర కుల ఆరాధ్య దైవం వడ్డె ఓబన్న విగ్రహాన్ని యాదిగిరి గుట్ట తాసిల్దార్ కార్యాలయం వద్ద ఈ నెల 20న విగ్రహావిష్కరణ జరుగుతున్నందున జిల్లాలోని వడ్డెరికుల సభ్యులు ఈ విగ్రహావిష్కరణలో పాల్గొని విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని మండల సంఘం అధ్యక్షులు గొలుసుల నరసింహ వడ్డెర కులస్తులను తెలిపారు ఈ వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కరపత్రం శుక్రవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు ఇరువైన జరుగు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణలో వడ్డెరి కుల సభ్యులు పాల్గొని వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.వడ్డే ఓబన్న 1807 జనవరి 11న ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ ప్రాంతంలోని రేలాడు లో వడ్డే సుబ్బమ్మ సుబ్బయ్య దంపతులకు జన్మించాడు స్వాతంత్ర సం గ్రామంలో విరోచిత పోరాటం చేసిన వీర యోధుడు దిశాలి వడ్డె జాతీయుడు బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసిన తెల్లవారి గుండెల్లో సింహంగా వడ్డే ఓబన్న చెరగని ముద్ర వేశారు. అగ్రవర్ణాల అధిపత్యం కారణంగా ఆంగ్లేయులు సైన్యంతో పోరాడినవారు ఎంతోమంది అమాయకుల పేర్లు చరిత్ర పుటల్లో వీరులుగా నిలిస్తే నిజమైన నివాళులర్పించినట్లని వడ్డెర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన

**- పీఆర్సీ అమలు, ఓపీఎస్ పునరుద్ధరణపై డిమాండ్**

**సమస్యల పరిష్కారం కోరుతూ...తహసీల్దార్‌కు వినతి పత్రం**



**మణుగూరు ,ఏప్రిల్ 17(మీడియా టుడే):**

తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మిక, పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తమ సమస్యల పరిష్కారం కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.నల్ల బ్యాడ్జీల ద్వారా ప్రభుత్వంపై తమ నిరసన వ్యక్తం చేస్తూ, సమస్యలపై వెంటనే స్పందించాలని కోరారు.అనంతరం మణుగూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి, పరిష్కారం కోసం చొరవ చూపాలని డిమాండ్ చేశారు.పీఆర్సీ కమిషన్ నివేదికను వెంటనే ప్రకటించి 51% ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని కోరారు. అలాగే నూతన హెల్త్ కార్డులను తక్షణమే ప్రవేశపెట్టాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్‌ను వెంటనే చెల్లించాలని కోరారు.మొత్తం 63 సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరుతూ, అనంతరం మణుగూరు మండల తహసీల్దార్ నరేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ నాయకులు బి. ఐలయ్య, పి. త్రినాథ్ రావు, షేక్ మీరా హుస్సేన్, డోలు శ్రీనివాస్, నాగమణి, వి. కోటేశ్వరరావు, సురేష్, బాలరాజు, ఎస్. కృష్ణ బాబు, వీరు, డి. భాస్కర్, టి. రమేష్, శివకృష్ణ, బి. లక్ష్మణ్, సిహెచ్. భద్రమ్మ, లూయిస్ నాగమణి, ఆశాలత, మహాలక్ష్మి, సుగుణ, ఐ. రాణి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట లో ఎమ్మెల్యే పద్మావతితో అరైవ్-అలైవ్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాంలో పాల్గొన్న మునిసిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు




**కోదాడ, ఏప్రిల్ 17 (మీడియా టుడే)-:**

సూర్యాపేటలోని రుద్రంగి ఫంక్షన్ హాల్‌లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్--అలైవ్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహా హాజరయ్యారు.ఈ సందర్భంగా సౌమ్య మిశ్రా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చన్నారు. ఎస్పీ నరసింహా రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ యువత ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణించాలన్నారు. మునిసిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## బీజేపీ ఎంపీ తేజస్వి తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

**పార్లమెంట్ వద్ద ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి నిరసన**

**రాష్ట్ర విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరం**

**ప్లేకార్డులు చేతబట్టి కాంగ్రెస్ ఎంపీలతో కలిసి నినాదాలు చేసిన రామసహాయం**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య రాష్ట్ర విభజనపై ద్వేషపూరితంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పార్లమెంట్ వద్ద తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడటాన్ని భారత్- పాకిస్తాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ బలిదానాలకు కాంగ్రెస్సే కారణమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కూడా వెనక్కు తీసుకోవాలని, ఇది తెలంగాణ అమరవీరుల త్యాగాలను అవమానపరచడమే అని అన్నారు. బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ పట్ల ద్వేషాన్ని వెళ్ళగక్కారని, పార్లమెంటు రికార్డుల్లో ఈ వ్యాఖ్యలను శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేస్తూ.. బిజెపి క్షమాపణలు చెప్పాలి. తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించాలి అంటూ..నినాదాలతో హోరెత్తించారు.

## పొడియం బాలరాజుకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గంలో స్థానం

**మణుగూరు ,ఏప్రిల్ 16(మీడియా టుడే):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొడియం బాలరాజును భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు.తనను రాష్ట్ర కార్యవర్గంలోకి ఎంపిక చేసి అవకాశం కల్పించిన ఒదుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి,కేంద్ర మంత్రి హోదాలో ఉన్న నాయకత్వానికి, అలాగే బండి సంజయ్,ఎంపీ ఈటల రాజేందర్ లతో పాటు జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, నాయకత్వం, కార్యకర్తలను సమన్వయం చేస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని బాలరాజు పేర్కొన్నారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల అభివృద్ధిపై దృష్టి సారించి అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు.వికసిత భారత్ లక్ష్యంతో ప్రజలందరూ బీజేపీకి తోడ్పడాలని పిలుపునిచ్చిన ఆయన, వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ముగిసిన టాస్క్ మూడు రోజుల శిక్షణ

**ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి**

**నేలకొండపల్లి ఏప్రిల్ 17 మీడియా టుడే**



నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్)ఆధ్వర్యంలో ఈనెల16నుంచి18 వరకు మూడు రోజుల పాటు ట్యాలీ విత్ జీఎస్టీ లో విద్యార్థులకు ఇచ్చిన శిక్షణ విజయవంతంగా ముగిసినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరితో మాట్లాడారు.మాస్టర్ ట్రైనర్ టి రామకృష్ణ బీకాం విద్యార్థులకు జీఎస్టీతో ట్యాలీపై మెళకువలు నేర్పించారన్నారు. నేడు టాలీ, జీఎస్టీ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మూడు రోజుల శిక్షణ విద్యార్థులందరికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ నారాయణ స్వామి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి వెంకటేశ్వరరెడ్డి,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు,ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రమేష్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిభా ప్రదర్శన వేదికగా 'సాధన-2026'



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 17 :**
లలిత, ప్రదర్శన కళల విభాగం విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే 'సాధన-2026'ను శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం డ్యాన్స్ స్టూడియోలో ఉత్సాహభరితంగా నిర్వహించారు. హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళల విభాగం అధ్యాపకులు కర్ణాటక సంగీతం, భరతనాట్యం, కూచిపూడి, థియేటర్, లలిత కళలలోని మైనర్, ఓపెన్ ఎలెక్టివ్ కోర్సులలో చేరిన విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. సెమిస్టర్ చివరి ప్రాక్టికల్ పరీక్షలలో భాగంగా, విద్యార్థులు తమ అభ్యాసాన్ని, కళాత్మక ఎదుగుదలను ప్రతిబింబించేలా ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, కూచిపూడి, భరతనాట్యం, థియేటర్ ఆర్ట్స్ విభాగాల నుంచి పాల్గొన్నవారు తమ అకడమిక్ మూల్యాంకనంలో భాగంగా అద్భుతమైన వేదిక ప్రదర్శనలు ఇచ్చారు. కూచిపూడి విభాగానికి డాక్టర్ వై.లలిత సింధూరి, వైష్ణవి ప్రతివాది మార్గదర్శకత్వం వహించగా, భరతనాట్యం ప్రదర్శనలకు అంజు అరవింద్ మార్గదర్శకత్వం వహించారు. నాటక కళల ప్రదర్శనలకు డాక్టర్ శ్యామ్ ప్రకాష్ నాయకత్వం వహించగా, కర్ణాటక సంగీత విద్యార్థులకు మృదురవళి దర్భ మార్గదర్శకత్వంలో శిక్షణ ఇచ్చారు. మృదంగంపై చంద్రకాంత్, వయోలిన్ పై వాసు అందించిన ప్రత్యక్ష సంగీత సహకారంతో ఈ ప్రదర్శనలు మరింత సుసంపన్నమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ప్రతి ప్రదర్శన దాని కళాత్మక నైపుణ్యానికి, భావ గాఢతకు విస్తృత ప్రశంసలను అందుకుంది.

## దోమల రహిత నగర నిర్మాణానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

**ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలి - ఘట్కేసర్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి**

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: నాగారం ఏప్రిల్ 17**
ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం వార్డులో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏంటమాలజీ విభాగం దోమల నివారణ చర్యలను మరింత వేగవంతం చేసింది.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు, ఘట్‌కేసర్ డిప్యూటీ కమిషనర్ వాణి ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భాగంగా నాగారం డివిజన్ పరిధిలోని అరవింద్ నగర్, దయార కుంట ప్రాంతాలలో ప్రజలకు దోమల నివారణపై అవగాహన కల్పించబడింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ద్వారా దోమ గుడ్డు నుండి లార్వా దశ వరకు మరియు పెద్ద దోమగా ఎలా మారుతుందో మొబైల్ వీడియోలు, ఫ్లిప్ బుక్స్ ద్వారా ప్రత్యక్షంగా వివరించారు.ఏంటమాలజీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగిస్తూ, ప్రజలకు తగిన సూచనలు అందించారు. ముఖ్యంగా ఓవర్ హెడ్ ట్యాంకులు, డ్రమ్ములు, కూలర్లు, పాత టైర్లు, పూల కుండీలు, కొబ్బరి బొండాలు మరియు ఇతర నిరుపయోగ వస్తువులలో నిల్వ నీరు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని




సూచించారు.అలాగే కాలనీలు, బస్తీలు, గేటెడ్ కమ్యూనిటీలలో కాలనీ సంక్షేమ సంఘాలు, మహిళా సంఘాలు మరియు ఎం ఎం సి అధికారుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం జరుగుతోంది.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వాణి మాట్లాడుతూ,"దోమల నివారణ ప్రతి పౌరుని బాధ్యత. దోమల రహిత నగర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారి తమ ఇళ్లలో మరియు పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఈ శ్రీనివాస్, ఏ ఈ చంద్రశేఖర్, ఎస్ ఎస్, ఈ ఎస్, డబ్ల్యూ ఈ ఎస్ (ఏంటమాలజీ), శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**9వ వార్డు కౌన్సిలర్ బానాపురం రాజు**



**నారాయణఖేడ్, ప్రతినిధి:**
నేటి డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ కంప్యూటర్ రంగంలో ప్రావీణ్యం సంపాదిం చాలని, తద్వారా ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని నారాయణఖేడ్ 9వ వార్డు కౌన్సిలర్ బానాపురం రాజు పిలుపునిచ్చారు.శిక్షణ కేంద్రం ప్రారంభం:నారాయణఖేడ్ పట్టణంలోని సాహితీ కళాశాల భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎస్వీఎస్ (ూఖా) టెక్నాలజీస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

**ఉపాధికి కంప్యూటర్ విద్యే కీలకం:**
కంప్యూటర్ బేసిక్స్, విండోస్ ఆపరేటింగ్ సిస్టం, ఎమ్మెస్ ఆఫీస్ (వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్) వంటి అంశాల్లో కనీస జ్ఞానం ఉండటం వల్ల అటు ఉన్నత చదువులకు, ఇటు సాఫ్ట్‌వేర్ మరియు ఇతర ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలకు ఎంతో దోహదపడుతుందని రాజు పేర్కొన్నారు. ఈ శిక్షణ కేంద్రాన్ని స్థానిక యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**45 రోజుల్లో డిప్లమా కోర్సు:**
ఈ సందర్భంగా ఎస్వీఎస్ టెక్నాలజీస్ డైరెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ, తమ సంస్థలో 45 రోజుల స్వల్పకాలిక కోర్సు ద్వారా కంప్యూటర్ అప్లికేషన్స్‌లో డిప్లమా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నాణ్యమైన శిక్షణను అందించి విద్యార్థులను డిజిటల్ రంగంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు మధుసూదన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జైపాల్, మనోజ్ , మనోహర్, శ్యాంసన్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**టీజీఈజేఏసీ డిమాండ్ - ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం**

**యూనియన్ మండల నాయకుడు ఈ రంగారావు**

**నేలకొండపల్లి ఏప్రిల్17 మీడియా టుడే**
నేలకొండపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారంమధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సంయుక్త వేదిక టీజీఈజేఏసీ (టీజీఈ జేఏసీ) ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసిన నేపథ్యంలో, ప్రభుత్వ దృష్టికి ఉద్యోగుల ఆవేదనను తెలియజేసేందుకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా టీజీఈజేఏసి నాయకుడురంగారావుమాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలపై పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు సరైన స్పందన రాకపోవడం బాధాకరమన్నారు.రాష్ట్రంలోని సుమారు 15.25 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ పరిపాలన సమర్థవంతంగా సాగాలంటే ఉద్యోగుల సంక్షేమం అత్యంత కీలకమని, ఉద్యోగులు ప్రభుత్వ అభివృద్ధికి ప్రధాన భాగస్వాములని పేర్కొన్నారు. ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి సరైంది కాదని, సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే



పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ (పి ఆర్ సి) వెంటనే ప్రకటించి అమలు చేయాలి.పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు విడుదల చేయాలి.సీపీఎస్ (సిపిఎస్) రద్దు చేసి ఓపీఎస్ (ఓ పి ఎస్) అమలు చేయాలి.ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్యం అందేలా ఈహెచ్ఎస్ / ఆరోగ్య కార్డుల సమస్యలు పరిష్కరించాలి.ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, అలాంటి ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని,న్యాయమైన హక్కుల సాధన వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఉద్యోగుల ఐక్యతే తమ బలం అని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఈ సందర్భంగా ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల తాసిల్దార్ రాంప్రసాద్ కు అందజేశారు. ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు భారీ సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నేలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య.మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అల్లం రవి.సుందర్ సింగ్.టి సురేష్.బండి పద్మ. గోవిందరావు.పిన్నెబోయిన వెంకటేశ్వరరావు. ఏటుకూరిరామారావు. వెంకటేశ్వరరావు. భాస్కరరావు.ఝాన్సీరాణి.ఆర్ శ్రీను.గురవయ్య.కె పద్మ.జ్యోతి. శ్రీను.తదితరులుపాల్గొన్నారు.

## శాతవాహన అభివృద్ధికి కృషి చేస్తాం

**- నూతన కార్యనిర్వాహక మండలి సభ్యులు**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 17 :**
కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయానికి నూతనంగా నియమితులైన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఉపకులపతికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, పరిపాలనా వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై పరస్పరం చర్చించి విశ్వవిద్యాలయాన్ని విద్యాబోధనలో పరిశోధనలలో ముందుకు తీసుకెళ్లడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలియజేయగా ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ నూతన సభ్యులకు అభినందనలు తెలియజేసి, విశ్వవిద్యాలయ అభివృద్ధికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ ఇతర విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన నారాయణఖేడ్ డివిజన్ ఉద్యోగస్తులు



**తేదీ: 17/04/2026**
ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు ౧+జుజీూజ పిలుపుమేరకు TGEJAC ఛైర్మెన్ మహమ్మద్ జావీద్ అలీ గారి ఆదేశాల మేరకు నారాయణఖేడ్ డివిజన్ లో ఉద్యోగులందరూ మధ్యాహ్న భోజన సమయంలో నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది. సిర్గాపూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన నిరసన కార్యక్రమంలో ౧చీ+ూ నారాయణఖేడ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ మిస్కిన్, పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజు, జిల్లా జాయింట్ కార్యదర్శి బాలు, జిల్లా ఈసీ మెంబర్ జనార్దన్ రెడ్డి లు పాల్గొనడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పీఆర్సీ ని అమలు చేయాలని, పెండింగ్ ణూూ లను మరియు పెండింగ్ బిల్లులను ఒకే విడతలో విడుదల చేయాలని మరియు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారంగా జూూ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అలాగే ఉద్యోగుల హెల్త్ స్కీం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## ఎండాకాలం జాగ్రత్తలు తెలియజేయాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల అంబేద్కర్ నగర్ అర్బన్ ఆరోగ్య వైద్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

**ఎండాకాలం నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే జాగ్రత్తలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 17 :**



సి రిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ ఆరోగ్య వైద్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి.. సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీల రిజిస్ట్రేషన్, టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి .. వారి అనారోగ్య సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు. మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పరిశీలనలో వైద్యురాలు రేణుక, సిబ్బంది తదితరులు ఉన్నారు

## శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపి రమేష్ నాయుడు ఐపీఎస్

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 17**




వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర రైల్వే మరియు రోడ్డు భద్రత ఐజీపి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఐజిపి కి ఆలయ అర్చకులు,వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.దర్శనం అనంతరం ఆలయ మండపంలో స్వామివారి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. వారి వెంట వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ వీరప్రసాద్, ఆర్.ఐ సురేష్, ఎస్సైలు, ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్,ఆలయ పర్యవేక్షకులు ఎన్. రాజేందర్, ఆలయ ఉద్యోగులు హాజరయ్యారు.

# జీవీ మాల్‌లో కార్మికుల శ్రమ దోపిడీ

**- రేణుక అక్షరం మహిళా మండలి.**

**కనీస వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న కార్మికులు .**

**లేబర్ శాఖ నిర్లక్ష్యంపై ఆగ్రహం..తనిఖీలు చేపట్టాలని డిమాండ్.**



**మణుగూరు ,ఏప్రిల్ 17(మీడియా టుడే):**
మణుగూరు ప్రాంతంలో జీవీ మాల్‌తో పాటు వస్త్ర దుకాణాలు, కిరాణా షాపులు, పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని రేణుక అక్షర మహిళా మండలి ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కనీస వేతన చట్టం ప్రకారం జీతాలు ఇవ్వకపోవడంతో పాటు పని గంటలు పెంచి కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని,ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పనిచేయించుకుని నెలకు కేవలం రూ.7,000 నుంచి రూ.8,000 వరకు మాత్రమే జీతాలు ఇస్తున్నాయని,అదనంగా ఓవర్‌టైమ్ పనులు చేయించుకుని సరైన పారితోషికం ఇవ్వడం లేదని కార్మికులు వాపోతున్నారన్నారు.వస్త్ర దుకాణాల్లో పనిచేస్తున్న మహిళలు రోజుకు 12 గంటలకు పైగా నిలబడే పరిస్థితుల్లో పనిచేయాల్సి రావడంతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అయినప్పటికీ యజమానులు తగిన సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. ఈ పరిస్థితులపై స్థానిక లేబర్ అధికారులు స్పందించి అన్ని షాపులు, హోటళ్లు, పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రేణుక అక్షరం మహిళా మండలి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# కల్వకుర్తిలో అరైవ్‌అలైవ్ రోడ్డు భద్రత పై అవగాహన

**సిఐ నాగార్జున - ఎస్సై మాధవరెడ్డి**

**-వాహనం డ్రైవర్లకుఉచిత కంటి వైద్య శిబిరం**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 17**
రోడ్డు భద్రతలో భాగంగా అరైవ్ అలైవ్ ప్రోగ్రాం ను కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్లకు ,ఎన్జీవోస్, స్వచ్ఛంద సంస్థల సభ్యులకు,ఫస్ట్ ఎయిడ్,సిపిఆర్ అదేవిధంగా గోల్డెన్ అవర్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ వర్షిత్ రెడ్డి కల్వకుర్తి సీఐనాగార్జున,కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి,పోలీస్ సిబ్బంది వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచులు,వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది.

**పోలీస్ స్టేషన్‌ఆవరణలో వాహన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం**
పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో కల్వకుర్తి డిఎస్పి సైరెడ్డి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ డ్రైవర్లకు కంటి చూపు ముఖ్యమని కంటిచూపు మంచిగాఉంటే ఎలాంటిరోడ్డుప్రమాదాలు జరగకుండాజాగ్రత్తలు తీసుకోవచ్చని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఉల్లంఘించినవారిపై చర్యలు తీసుకోబడతాయనితెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐ కల్వకుర్తి, సీఐ వెల్దండ, ఎస్సై కల్వకుర్తి, ఎస్సై వెల్దండ, ఎస్సై చారకొండ ఎస్సై ఉరుకొండ, ఎస్సై వంగూరు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం లో 38 మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించగా 16 మంది డ్రైవర్లకు కంటి అద్దాలు సూచించడం జరిగిందని పోలీసులు తెలిపారు,ముగ్గురు డ్రైవర్లకు కంటి కి సంబంధించిన సర్జరీలు చేయాలని తెలియజేశారు. ఉచిత కంటి వైద్య శిబిరంఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్,తూడుకుర్తి వారు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది.

# అశ్వారావుపేట మండల సర్పంచ్‌ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా గుజ్జా సంకుర్‌రావు**

**-- మడకం నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగ ఎన్నిక.**



**అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు,ఏప్రిల్ 17(మీడియా టుడే**
అశ్వారావుపేట మండలంలోని ఉట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కాసాని గార్డెన్స్‌లో నిర్వహించిన సర్పంచ్‌ల సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు సంవత్సరాల కాలానికి జరిగిన ఈ ఎన్నికల్లో గుజ్జా సంకుర్‌రావు (కన్నాయిగూడెం) మండల అధ్యక్షుడిగా, మడకం నాగేశ్వరరావు (రామన్నగూడెం) ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా పాయం శ్రీదేవి (గుమ్మడివల్లి), మడకం కుమారి (నారాయణపురం), సత్యం లక్ష్మికుమారి (ఉట్లపల్లి) ఎన్నిక కాగా, గౌరవ అధ్యక్షుడిగా వగ్గేల లక్ష్మణరావు (కొత్త మామిళ్లవారి గూడెం), కోశాధికారిగా కోర్స రాజేష్ (తిరుమలకుంట) ఎంపికయ్యారు. ఇతర సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గుజ్జా సంకుర్‌రావు, ప్రధాన కార్యదర్శి మడకం నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. సర్పంచ్‌లకు ఇబ్బందులు కలిగితే సంఘం తరఫున అండగా నిలుస్తామని, అవసరమైతే పోరాటాలకు సిద్ధమని స్పష్టం చేశారు.

# ఆదివాసి గ్రామాల్లో తాగునీటి కష్టాలు

**సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి ఐఎఫ్‌టీయూ.**

**తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలి- - ఎస్.డి. నాసర్ పాషా.**



**మణుగూరు ,ఏప్రిల్ 17(మీడియా టుడే):**
పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలాల్లో నివసిస్తున్న ఆదివాసి, గిరిజన గ్రామాల ప్రజలు వేసవి తీవ్రతతో తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ఏపీఓ హెచ్ డేవిడ్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.డి. నాసర్ పాషా మాట్లాడుతూ, పలు ఆదివాసి గ్రామాల్లో తాగునీటి తీవ్ర కొరత నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.మణుగూరు మండలంలోని పెద్దిపల్లి, సర్వాయి గుంపు, రేగులగండి, ఇప్పలగుంపు, బుడుగుల గ్రామాల్లో, అలాగే అశ్వాపురం మండలంలోని కుమ్మరిగుంపులో మిషన్ భగీరథ ప్రాజెక్ట్ సమీపంలో ఉన్నప్పటికీ ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని మరిన్ని ఆదివాసి గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు అప్పటి వరకు పంచాయతీల ద్వారా ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేయాలని అధికారులను కోరారు. అలాగే మణుగూరు రైల్వే స్టేషన్ నుండి రాయన్నపేట ప్రధాన రహదారి నిర్మాణానికి ఐటీడీఏ ద్వారా మంజూరైన రూ.30 లక్షల నిధులతో పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.రేగులగండి రహదారి నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించాలని, కృష్ణసాగర్ పంచాయతీ పరిధిలోని చింతలక్ష్మీనగర్ గ్రామానికి తక్షణమే బోరు వేయించాలని కోరారు.ఆదివాసి గ్రామాలకు రహదారి, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సిందిగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్‌ను వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.

# చిల్కానగర్ డివిజన్‌లో సజావుగా మంచినీటి సరఫరా చేయాలి

**ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ - అధికారులకు వినతిపత్రం అందించిన కాంగ్రెస్ నాయకులు**

**- తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ**

**ఉప్పల్, ఏప్రిల్ 17 (మీడియా టుడే ప్రతినిధి):**
చిల్కానగర్ డివిజన్‌లో ప్రజలకు సజావుగా మంచినీటి సరఫరా జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను కోరారు. ఈ సందర్భంగా చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో మంచినీటి సరఫరా విభాగం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుప్రియను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డివిజన్‌లో నెలకొన్న తాగునీటి సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. పలు కాలనీల్లో సరఫరా అంతరాయం, తక్కువ ఒత్తిడి, అసమయాల్లో నీటి పంపిణీ వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారి సుప్రియ, సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి నీటి సరఫరా సజావుగా జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిల్కానగర్



డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అక్కిటి ఆగం రెడ్డి, మల్కాజ్గిరి డిసిసి ప్రధాన కార్యదర్శి కొంపల్లి బాలరాజు, నల్లవల్లి మహేందర్, నారోజు రాధాకృష్ణ, సోను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న పురస్కారం అందుకున్న చేవెళ్ల రమేష్

**- డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో గౌరవం**

**- సామాజిక సేవలకు గుర్తింపుగా పురస్కారం అందించిన ఉత్సవాల కమిటీ**



**ఉప్పల్, ఏప్రిల్ 17 ( మీడియా టుడే):**
డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి లో మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత రత్న పురస్కారాల కార్యక్రమంలో మల్లాపూర్ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు చేవెళ్ల రమేష్ దళిత రత్న పురస్కారం అందుకున్నారు.ఎన్నో సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ ఉద్యమంలో కట్టుబడి పనిచేస్తూ, సామాజిక సేవలో ముందుండి సేవలందిస్తున్నందుకు ఈ పురస్కారం లభించినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న తన ప్రయాణాన్ని గుర్తించి, మహనీయుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా అన్ని విధాల సహకరిస్తూ దళిత బహుజన పేద వర్గాల కుటుంబాలకు అండగా నిలిచినందుకు ఈ గౌరవం దక్కడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా దళిత రత్న పురస్కారాన్ని అందజేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు తిప్పారపు లక్ష్మణ్ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు కేశపాక రామ్ చందర్ మాదిగ, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు అంజి మాదిగ విహెచ్పిఎస్ వినయ్ మాదిగ దళిత సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి గొల్లూరి సోమన్న ఏనుగుల నాగేష్ రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పురస్కారం తనకు ఇప్పిచ్చిన అంజన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవలో మరింతగా కృషి చేస్తానని చేవెళ్ల రమేష్ పేర్కొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు

**ఎస్ఈ వేణు మాధవ్ - 17 రోజుల్లోనే 541 సర్వీసులు పూర్తి**

**జూన్ నెల వరకు పెండింగ్ పనులన్నీ పూర్తి.**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 17 :**
జిల్లాలో రైతులకు సాగు నీటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) టి. వేణు మాధవ్ తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా విద్యుత్ పురోగతి వివరాలను వెల్లడించారు. కేవలం 17 రోజుల వ్యవధిలోనే జిల్లావ్యాప్తంగా 541 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేయడం విశేషమని ఆయన తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం మొత్తం కలిపి 1400 సర్వీసులు మాత్రమే మంజూర్ కగా ప్రస్తుత వేగం విద్యుత్ శాఖ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా వ్యవసాయ అవసరాల కోసం ప్రత్యేకంగా అదనంగా 28 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు.జిల్లాలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 1950 సర్వీసులను జూన్ నెల నాటికి పూర్తి స్థాయిలో మంజూరు చేస్తామని ఎస్ఈ స్పష్టం చేశారు. దీనికి కావాల్సిన విద్యుత్ స్తంభాలు, కండక్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి మెటీరియల్ అంతా సిద్ధంగా ఉందని, పనులు నిరంతరాయంగా కొనసాగుతాయని భరోసా ఇచ్చారు ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్న క్రమంలో రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందించడమే తమ ప్రధాన లక్ష్యమని వేణు మాధవ్ పేర్కొన్నారు. వినియోగదారుల భద్రత, శ్రేయస్సే తమ మొదటి ప్రాధాన్యత అని, మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు శాఖ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రాహ-వీర్ పథకం క్రింద గోల్డెన్ అవర్‌లో సహాయం చేసిన వారికి 25 వేలు బహుమతి.**

**-ఖమ్మం జిల్లాలో 30 బ్లాక్ స్పాట్లను సరిదిద్దడంతో ప్రమాదాలు తగ్గుదల.**

**-రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై ఏఐ ద్వారా కఠిన చర్యలు.**

**-హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి... నిర్లక్ష్యం ప్రాణాంతకం.**

**-ఆర్టీవో కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక**

**అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా రవాణాధికారి కార్యాలయంలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, లా అండ్ ఆర్డర్ అదనపు డిసిపి ప్రసాదరావు లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు ఆర్టీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**
రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. రాహ–వీర్, పిఎం రాహత్ అనే రెండు కొత్త పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రమాద బాధితులను గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి తరలించిన వారికి రాహ–వీర్ పథకం క్రింద 25 వేలు ప్రోత్సాహకంగా అందజేస్తామని తెలిపారు. పీఎం రాహత్ పథకం క్రింద ప్రమాద బాధితులకు లక్షన్నర వరకు నగదు రహిత చికిత్సను పూర్తిగా ఉచితంగా అందిస్తామని వివరించారు.ఈ పథకాలు గోల్డెన్ అవర్‌ను సమర్థవంతంగా వినియోగించేందుకు తీసుకొచ్చినవని తెలిపారు. సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం మన రక్షణ కోసమేనని, వాటిని తప్పించుకోవాలని ప్రయత్నించడం సరికాదని సూచించారు. కారులో ప్రయాణించే సమయంలో డ్రైవర్ మాత్రమే కాకుండా ప్రయాణికులు కూడా తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు.ఖమ్మం జిల్లాలో టాప్ 30 యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్లను గుర్తించి సరిదిద్దినట్లు తెలిపారు. దీని వల్ల ప్రమాదాలు తగ్గి ఈ ఏడాది 15 మంది ప్రాణనష్టం తగ్గిందని అన్నారు. మరిన్ని బ్లాక్ స్పాట్లను గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాంగ్ సైడ్ డ్రైవింగ్‌ను గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ) టెక్నాలజీని వినియోగించి వాహనాలను గుర్తించి భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పునరావృతంగా నిబంధనలు ఉల్లంఘించే వారి లైసెన్సులు రద్దు చేసి వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.ఖమ్మం జిల్లా రోడ్డు భద్రతలో అగ్రగామిగా నిలవాలని, ప్రమాదాలు జరగకుండా అందరూ కృషి చేయాలని సూచించారు.

**నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ**
ప్రభుత్వం ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని తెలిపారు. రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ప్రయాణికుల భద్రత అత్యంత ముఖ్యమని అన్నారు.హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల ఎన్నో ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలను చూస్తున్నప్పటికీ ఇంకా నిర్లక్ష్యం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి తమను తాము రక్షించుకోవాలని, ఒకరి ప్రాణ నష్టం కుటుంబానికి, తమకు ఎంతో పెద్ద నష్టాన్ని కలిగిస్తుందని తెలిపారు.

**లా అండ్ ఆర్డర్ అదనపు డిసిపి ప్రసాదరావు మాట్లాడుతూ**
అరైవ్ అలైవ్ అంటే ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరూ సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవడం అని భావించాలన్నారు. వాహనదారులు అందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఆటో డ్రైవర్లు యూనిఫారం ధరించడం తప్పనిసరి అని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రయాణికులు కూడా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు.అలాగే కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. అవగాహన కార్యక్రమం అనంతరం కఠినంగా నిబంధనలు అమలు చేస్తామని హెచ్చరించారు. అంతకుముందు కార్యాలయ ఆవరణలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్, డాక్టర్లచే డ్రైవర్లకు నిర్వహిస్తున్న కంటి పరీక్షలను పరిశీలించారు. డ్రైవర్లు ఆరోగ్యంగా ఉండటం రోడ్డు ప్రమాదాల నివారణలో కీలకమని అన్నారు.అలాగే రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన ఆడియో విజువల్ (ఏవీ) ప్రదర్శనను వీక్షించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్, మేయర్ లు కేఎంసి డిఆర్ఎఫ్ టీమ్ సిబ్బందికి హెల్మెట్లు ప్రధానం, రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు, ఆర్టీసీ ఖమ్మం రీజియన్ లో ఉత్తమ డ్రైవర్ లకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఆర్టీఓ జె.ఎన్. శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ఏఎంవిఐలు జి. దినేష్, జి. సుమలత, ఆర్టీఏ మెంబర్ జి. వెంకన్న, కౌన్సిలర్లు, వాహనదారులు, ప్రజలు, సాంస్కృతిక సారథి కళాకారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

**ప్రజలు సైబర్, రహదారి ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి - ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి**

**రహదారుల ప్రమాదాల నివారణకు అవగాహన కీలకం - కలెక్టర్ అంకిత్.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్15(మీడియా టుడే):**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న రహదారుల భద్రత వారోత్సవాలలో "అర్రైవ్ అ లైవ్" కార్యక్రమం కింద శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ,జిల్లాలో చోటుచేసుకున్న రహదారి ప్రమాదాలు, వాటి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.గుడ్ సమారిటన్ విధానం, త్వరలో అమలులోకి రానున్న పీఎం అర్వత్ పథకం గురించి కూడా వివరించారు. ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు నిత్యం సైబర్ మోసాలు,రహదారి ప్రమాదాలపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ మోసాల్లో డబ్బులు కోల్పోతే తిరిగి సంపాదించుకోవచ్చుగానీ, రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతే కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని అన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ ఉపయోగించ కపోవడం వంటి కారణాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని అన్నారు.గ్రామస్థాయిలో గ్రామసభల ద్వారా రహదారి భద్రతపై తీర్మానాలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ హైవేలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు వంటి చర్యలు చేపడుతోందని తెలిపారు

**జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ,**
రహదారి ప్రమాదాల నివారణకు అవగాహన అత్యంత ముఖ్యమైనది. 'అర్రైవ్ అ లైవ్' కార్యక్రమం ద్వారా జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ముఖ్యంగా విద్యార్థులు, యువత ముందుకు వచ్చి సమాజంలో రహదారి భద్రతపై చైతన్యం కల్పించాలి.జిల్లాలో పరిశ్రమల కారణంగా భారీ వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ఇప్పటికే 38 బ్లాక్ స్పాట్లను గుర్తించి, అక్కడ ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.
సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ట్రాఫిక్ నియంత్రణను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని,ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ,**
రహదారి ప్రమాదాల నివారణలో పోలీస్ శాఖతో పాటు మున్సిపల్, వైద్య, రవాణా తదితర శాఖల సమన్వయం కీలకమని అన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ వినియోగించకపోవడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి రహదారి భద్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు.అనంతరం రహదారి భద్రతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పూసుకుంట గిరిజన కొండరెడ్డి సమాజానికి చెందిన వారికి హెల్మెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్, పాల్వంచ డిఎస్పి సతీష్, తాసిల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఆయుష్మాన్ ఆరోగ్య శిబిర క్యాంప్, ఎక్స్రే క్యాంపు వెంకట్రాంపురంలో**

# సర్పంచ్ కీసరి వెంకటరమణ ఉత్తమ డాక్టర్ వి నరేష్

**(మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 17 )**
ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎక్స్రే క్యాంపు శిబిరాన్ని వెంకట్రాంపురం గ్రామంలో సర్పంచి కీసర వెంకటరమణ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య శిబిర్ క్యాంపు ఎక్స్రే క్యాంపు టీవీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశాన్ని చేరత దేశంగా మార్చే లక్ష్యం వేగవంతం చేయటానికి నిర్వహించే 100 రోజుల కార్యక్రమం అన్నారు ఈ కార్యక్రమం ద్వారా క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు స్కూటం పరీక్షలు మరియు ఎక్స్రే పరీక్షలు చేయడం జరిగినది. సైట్ టీబీ ఇంజక్షన్ వేయటం వలన ముందస్తుగా వ్యక్తి శరీరంలో బ్యాక్టీరియా ఉన్నదా లేదా ముందస్తుగా తెలుసుకునే ఇంజక్షన్ ను సైట్ టీబీ అంటారు ఎక్స్రే ద్వారా ఊపిరితిత్తులు ఏ విధంగా పనిచేస్తున్నాయి తెలుసుకోవడం జరుగుతుందన్నారు ఎక్స్రే గాని స్కూటర్ పరీక్షలు కానీ పాజిటివ్ నిర్ధారణ అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిటపల్లి యందు ఉచితముగా టివి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు టిబి స్కూటర్ పాజిటివ్ ఉన్న వ్యక్తులు బరువు తగ్గటం రెండు వారాల కంటే ఎక్కువగా దగ్గు రావడం బరువు కోల్పోవడం ఆయాస పడటం తలనొప్పి జ్వరము నిరంతరంగా వస్తుంది ఇటు లక్షణాలను బట్టి టీబి ఉండొచ్చని చెప్పగలము అదేవిధంగా ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు 11 గంటల లోపు మరియు నాలుగు గంటల తర్వాత పనికి వెళ్లాలని సూచించారు గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలు 60 సంవత్సరాల పైబడిన వారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు వీరు వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలని తెలియజేయడం జరిగినది శరీర ఉష్ణోగ్రత పెరగడం వలన వణుకు పుట్టడం మొదటగా ఉండటం ఫిట్స్ రావడం పాక్షికంగా అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరుగుతుందని వివరించారు ఈ యొక్క లక్షణాలు ఉన్నవారు తరచుగా మంచినీళ్లు త్రాగటం మజ్జిగ నిమ్మరసం కొబ్బరి నీళ్లు పళ్ళ రసాలు తీసుకోవాలని సూచించారు అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళితే కాళ్లకు చెప్పులు ధరించటం టోపీ గొడుగు తెలకపాటి తెల్లని కాటన్ దోస్తులు ధరించాలని సూచించారు రోడ్లపై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు ప్రతి గ్రామపంచాయతీ అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పోస్ట్ ఆఫీస్ ఫీల్డ్ అసిస్టెంట్ రేషన్ డీలర్ల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని చెప్పారు, అత్యవసర పరిస్థితులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించుకోవాలని డాక్టరు తెలిపారు.





# కేజీబీవీ స్కూల్‌లో దోమల మందు పిచికారి

**సర్పంచ్ వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ - డాక్టర్ వి నరేష్**



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 17)**
ఈరోజు గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ మరియు డాక్టర్ వి నరేష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి డాక్టర్ కేజీబీవీ స్కూల్ ని సందర్శించి దోమల మందు పిచికారి చేయించడం జరిగినది సీజన్ వ్యాధుల గురించి మరియు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిలువ ఉండటం వలన దోమలు స్థావరం ఏర్పాటు చేసుకొని అవి కొట్టడం వలన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధులు రావడం జరుగుతుందని చెప్పారు కలుషితమైన ఆహార పదార్థాలు ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన టైఫాయిడ్ నీల విరోచనాలు బంక విరోచనాలు అలరా సంభవించే అవకాశం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని నీళ్లు కాచి వడబోసి త్రాగాలని అవగాహన నిర్వహించడం జరిగినది బాలికలకు అందరికీ హెచ్పీవీ వ్యాక్సిన్ మరియు వడదెబ్బ గురించి అవగాహన కల్పించడం జరిగింది హెచ్ పి వి వ్యాక్సిన్ 14 సంవత్సరాల పిల్లలు తీసుకొని క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్పీవీ వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నది కాబట్టి 14 సంవత్సరాల బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంజీవ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తీగల నరసింహా సూపర్వైజర్ వెంకటరమణ ఏఎన్ఎం అంజలి స్కూల్ సిబ్బంది గరుడ పెల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


# సమస్యలు పరిష్కరించాలని వినతి



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 17:**
రాయికల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం పెండింగ్ లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టిజిఈజేఏసి ఆధ్వర్యంలో తహసీల్దార్ నాగార్జునకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్2 నుండి పియర్సి అమలు, పెండింగ్ బిల్లులు 2 విడతలలో చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేసి...2003 డిఎస్సి వారికి ఓపిఎస్ అమలు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు ఒకేసారి చెల్లించాలని తహసీల్దార్ ద్వారా ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.పీఆర్సీ ప్రకటించి, పెండింగ్ లో ఉన్న 4 డిఎలు చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ నాయకులు తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు అంతడుపుల గంగారాజం, బొల్లె గంగాధర్, రాపర్తి నర్సయ్య , ఎలిగేటి రాజాకిశోర్, మహేశ్వర శర్మ, గుర్రం సత్యనారాయణ, దొంతి సతీష్, ముక్కెర శేఖర్, గాజంగి రాజేశం, బాపు రావు, రాము, మహేష్, కృష్ణహరి, బత్తిని నిరంజన్, తిరుకోవెల వెంకటనర్సయ్య, ఆసన్న, గంగారాజం, కార్తీక్, గిరిధర్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని హెచ్ఆర్సీలో ఫిర్యాదు

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 17:**



రాయికల్ పట్టణానికి చెందిన అమృత్ జల్ పథకం భూ బాధితుడు కుర్మా మల్లారెడ్డి శుక్రవారం మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేనెంబర్ 988/2/1/1/1, 988/2/1/2/1, 988/2/1/3/1 యందు కుర్మ మల్లారెడ్డి, కుర్మ నారాయణ రెడ్డి, కుర్మ ప్రేమ్ కుమార్లకు పట్టా భూములను ఉన్నాయి. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, మా అనుమతి లేకుండా వాటర్ ట్యాంకు నిర్మాణం కొరకు భూసేకరణ చేస్తున్నట్లుగా పై అధికారులకు నివేదిక పంపగా ల్యాండ్ అండ్ సర్వే విభాగం తప్పుడు సర్వే నిర్వహించి కాంట్రాక్టులకు కక్కుర్తిపడి, మమ్ములను బెదిరిస్తూ యంత్రాలతో ఇట్టి భూములలో నిర్మాణ పనులకు నాలుగు శాఖల అధికారులు కదిలి వచ్చి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. మాకు ఈ భూమే ఆదారమని...వాటర్ ట్యాంకు నిర్మాణము నిలిపివేసి, మా భూమిపై అధికారులు చేసిన తీర్మానాలు రద్దు చేయాలని మా భూములు మాకు ఇప్పించాలని కోరినట్లు తెలిపారు.

## 36వ డివిజన్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి వి వాక్సిన్ కార్యక్రమం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం 36 డివిజన్ ట్రంకు రోడ్డు లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్రావు వారి చేతులమీదుగా హెచ్ పి వి వ్యాక్సిన్ (గర్భసంచి క్యాన్సర్ రాకుండా) 14 సంవత్సరాల పిల్లలు అందరూ అర్హులు కావున పిల్లలకు వ్యాక్సిన్ వేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్. దేవి శ్రీ .డాక్టర్ వి .నిహారిక డిస్టిక్ వ్యాక్సిన్ లాజిస్టిక్ మేనేజర్ సి హెచ్ . రమణ సూపర్వైజర్స్ జెడ్ .జైపాల్. బి. సరోజినీ దేవి. ఏ ఎన్ ఎం లు సంధ్య .శారద. శిరీష. తదితరులు పాల్గొన్నారు కావున ఎక్కువ సంఖ్యలో పిల్లలందరూ ఈ అవకాశాన్నివినియోగించుకోగలరు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన




**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : ఏప్రిల్ 17**

దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం రోజు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ లా పి ఆర్ సి మరియు పెండింగ్ సమస్యలపై జాక్టో సంఘాల పిలుపు మేరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి, శ్రీను, దావీదు, శ్రీనివాస్, సంజీవ్, శ్రావణ్ పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు చేయూత

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 17:**



రాయికల్ మండలం ఇటిక్యాల 5వ అంగన్వాడి కేంద్రంలో ఆయమ్మగా విధులు నిర్వహిస్తున్న సాయమ్మ శుక్రవారం మృతి చెందగా.... సిడిపిఓ మమత బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం 10 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, వార్డు సభ్యులు ఉట్నూరి నరేష్, సెక్టార్ సూపర్ వైజర్ అనూహ్య, అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిల స్వప్న, అంగన్వాడి టీచర్లు సుజాత, సువర్ణ, అనురాధ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం నల్ల బ్యాడ్జీలతో నిరసన

**నడిగూడెం, ఏప్రిల్ 17 ( మీడియా టుడే):**



నడిగూడెం మండలం జడ్పిహెచ్ఎస్ రత్నవరం పాఠశాల లో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియ చేస్తున్న ూఖ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు, మండల ఎస్ టి యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు వీ.వెంకటాచారి, మంద పుల్లయ్య, వెంపటి నరేందర్ వై నారాయణరావు కరుణాకర్ జడ్.పి.హెచ్.ఎస్ రత్నవరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, రజిని, కృష్ణవేణిమరియు ఇతర ఉపాధ్యాయులు...ఈ సందర్భంగా ఎస్టీయూ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పి ఆర్ సి నివేదికను 51 శాతం ఫిట్మెంట్తో వెంటనే అమలు చేయాలని, నగదు రహిత హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ తక్షణమే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు

# మిర్యాలగూడలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 17 (మీడియా టుడే):**

మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఏఆర్సి ఫంక్షన్ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. గత ఏడాది జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో సుమారు 350 మంది మృతి చెందగా, వారిలో 90 శాతం మంది హెల్మెట్ ధరించని వారేనని తెలిపారు. అవగాహన కార్యక్రమాల అనంతరం హెల్మెట్ లేనివారిపై జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. గత ఏడాది మిర్యాలగూడ డివిజన్లో 93 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. అలాగే ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగితే తక్షణమే 100 లేదా 108 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటను 'గోల్డెన్ అవర్' అని పిలుస్తారని, ఈ సమయంలో బాధితులకు తక్షణ వైద్యసేవలు అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించిన వారికి రహవీర్ పథకం ద్వారా మొదటిసారి రూ.25,000, రెండోసారి రూ.50,000, మూడోసారి రూ.1 లక్ష వరకు పరిహారం అందిస్తారని తెలిపారు. ఇటీవల జిల్లాలో వెంకన్నకు రూ.25 వేల పరిహారం అందిన విషయాన్ని కూడా వెల్లడించారు. రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలిస్తే పోలీసులతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతున్నందున ట్రాఫిక్ సిబ్బంది సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు సహాయం అందించడంలో పోలీస్ కేసులు అవుతాయని భయపడుతున్న ప్రజలకు ప్రభుత్వం భరోసా కల్పించాలని సూచించారు. మిర్యాలగూడ పట్టణంలోని హైవేల వెంట ఉన్న మద్యం దుకాణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మిర్యాలగూడలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. హెల్మెట్ లేనివారికి జరిమానాలు విధించడం కంటే, హెల్మెట్ కొనుక్కొని వస్తేనే వాహనం ఇవ్వాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అవసరమని అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారికి ఇవ్వవలసిన ప్రథమ చికిత్స విధానాలను ప్రదర్శన ద్వారా చూపించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రోడ్డు భద్రతా నిబంధనలు పాటించే విధంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, వన్ టౌన్ సీఐ నాగభూషణరావు, టూ టౌన్ సీఐ సోమనరసయ్య, రూరల్ సీఐ పీఎన్డీ ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ చిలుకూరు సుధాబాలకృష్ణ, వైస్ చైర్పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, ఆర్టీవో, ఆర్టీసీ డీఎం, వైద్యాధికారులు, డ్రైవర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రకుంట హిందూ స్మశాన వాటికకు మంచి రోజులు

**- నూతన కమిటీతో శుభ్రత పనులు వేగవంతం**

**మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ స్వచ్ఛందంగా ముందుకు**

**ఉప్పల్, ఏప్రిల్ 17 (మీడియా టుడే ప్రతినిధి):**


ఎర్రకుంట హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి నూతన కమిటీ ఎన్నికతో మంచి రోజులు ప్రారంభమయ్యాయి. నూతన కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు.స్మశాన వాటికలో పిచ్చి చెట్లు, ఎండిపోయిన చెట్లు, చెట్ల కొమ్మలు, మట్టి కుప్పలు పేరుకుపోవడంతో ప్రాంగణం పూర్తిగా ఆక్రమితమై ఉండేది. దీంతో స్మశాన వాటిక పరిమితులు గుర్తించడం కష్టంగా మారి, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన రూ.3 కోట్ల వైకుంఠధామం పనులకు అవరోధంగా నిలిచింది.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ స్వంత ఖర్చులతో జెసిబిని ఏర్పాటు చేసి, గత రెండు రోజులుగా శుభ్రత పనులు చేపట్టిస్తున్నారు. స్మశాన వాటిక కమిటీ సభ్యులు కూడా దగ్గరుండి పర్యవేక్షిస్తూ శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్మశాన వాటిక నూతన కమిటీ అధ్యక్షులు మూర్తి నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎడ్ల కార్తీక్, కోశాధికారి కొమ్మగళ్ళ కౌశిక్, బందెల మనోజ్, సందీప్, బొడ్డు శివ, విష్ణు, శ్రీకాంత్, శంకర్, పరిశి తదితరులు పాల్గొన్నారు.

# వల్లాపురం శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి 3 కోట్ల 23 లక్షల రూపాయలు నిధులు మంజూరు

**-నిధులు మంజూరు పట్ల బట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు.**


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
PLANNING (VI) DEPARTMENT
G.O.Rt.No.87 Dated:17-04-2026
ORDER



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

ముదిగొండ మండలం వల్లపురం గ్రామంలోని పురాతన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి రూ.3 కోట్ల 23 లక్షల నిధులు మంజూరు చేయడం ఎంతో ఆనందదాయకం, అభినందనీయం. ఈ ఆలయం కేవలం ఆధ్యాత్మిక కేంద్రం మాత్రమే కాకుండా గ్రామ ప్రజల విశ్వాసానికి, సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోంది.గత రెండు దశాబ్దాలుగా ప్రతి శివరాత్రి సందర్భంగా కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామి దర్శనం చేసుకుంటూ, భక్తి భావాన్ని చాటుతూ వస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , నందిని విక్రమార్క ఈ దేవస్థానం పట్ల చూపుతున్న అనుబంధం ఎంతో ఆదర్శప్రాయం.ఈ నిధులతో దేవాలయం మరింత అభివృద్ధి చెంది, భక్తులకు సౌకర్యాలు పెరిగి, ప్రాంతీయ ఆధ్యాత్మిక ప్రగతికి తోడ్పడుతుంది. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక పరిరక్షణ రెండింటినీ సమన్వయం చేస్తూ తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా ప్రశంసనీయమైనది.ఈ దేవస్థానం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఐనాలనరసింహారావు మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మట్టా రవీందర్ రెడ్డి మరియు వల్లపురం గ్రామ ప్రజలు, ముదిగొండ, చింతకాని మండల ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# సింగరేణి ఆసుపత్రి వద్ద బస్ షెల్టర్ నిర్మాణానికి వినతి




**మణుగూరు ,ఏప్రిల్ 17(మీడియా టుడే):**

మణుగూరు ఏరియా పీవీ కాలనీ ఆసుపత్రి రహదారి వెంబడి రోగుల సౌకర్యార్థం బస్ షెల్టర్ నిర్మించాలని కోరుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మణుగూరు బ్రాంచ్ మేనేజర్ శివకృష్ణ చారికి టిబిజికెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు వినతిపత్రం అందించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (జూ=) కింద ఈ నిర్మాణం చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సహకారంతో బ్యాంక్ అభివృద్ధి సాధ్యమైందని, కార్మికులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. యూనియన్ బ్యాంక్ అమలు చేస్తున్న ప్రమాద బీమా పథకం కార్మికులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా ఈ పథకాన్ని విస్తరించాలని సూచించారు.బస్ షెల్టర్ నిర్మాణం వల్ల ఆసుపత్రికి వచ్చే రోగులు, వృద్ధులు, మహిళలకు ఎండ, వాన నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. ఈ వినతిపై బ్యాంక్ మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వరరావు, సుద్దాల సంపత్ కుమార్, పి.కె. నాగరాజు పాల్గొన్నారు.

# బాధితుడిని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్

**నారాయణఖేడ్:**



నారాయణఖేడ్ మున్సిపల్ పరిధికి చెందిన కొమ్ము శేఖర్ అనారోగ్యంతో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా శేఖర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, మున్సిపల్ కౌన్సిలర్లు వివేకానంద, మహేందర్, లక్ష్మణ్, మైతబ్, కొండల్ రెడ్డి, రమేష్, శ్రీనివాస్ గౌడ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు భారీ షాక్ బీజేపీకి దెబ్బ

### శంకరంపేట్‌లో బీఆర్ఎస్ వైపు భారీ వలసలు



**నారాయణఖేడ్:**
శంకరంపేట్ (ఆ) మండలంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. పలువురు కీలక నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతూ రాజకీయ సమీకరణాలను మార్చే విధంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్ కోకాపేట్‌లోని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాసంలో జరిగిన కార్యక్రమంలో, నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శివయ్యపల్లి గ్రామానికి చెందిన దాదాపు 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి బీఆర్ఎస్‌లో చేరాయి. గులాబీ కండువాలు కప్పుకుని తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా చేరిన నాయకులు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, గ్రామ స్థాయిలో నాయకత్వం ప్రజలను విస్మరించిందని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని నమ్మకం వ్యక్తం చేస్తూ పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి చిలకముక్కు మల్లేశం, వార్డు సభ్యులు చిలకముక్కు వెంకటేశం, దండు నర్సింలు, దండు చంద్రయ్య, కుక్కల బేత్తయ్య, కొంపల్లి ప్రవీణ్, కొంపల్లి రత్నయ్య, రాములు తదితరులు ఉన్నారు. అదేవిధంగా, కట్టెల వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెరమాండ్ల భాను బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరడం గమనార్హం. మండలంలో బీఆర్ఎస్ ప్రభావం రోజురోజుకు పెరుగుతోందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, సురేష్ గౌడ్, బూత్కూరి సుభాష్, దత్తు, అంజయ్య, శంకర్ గౌడ్, కుక్కల అంజయ్య, దండు శ్రీనివాస్, చిన్నకట్ట మల్లేశం, కుక్కల సాయిలు, చంద్రకాంత్, దుర్గయ్య, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ అభివృద్ధికి జాతీయ రహదారులే బలమైన అస్త్రం

**- గడ్కరీతో రవి కుమార్ గౌడ్ కీలక భేటీ**

**చీఎ-161, చీఎ-161బీ పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి - కేంద్రం పూర్తి సహకారం హామీ**

**నారాయణఖేడ్:**
కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ ను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ జి. రవి కుమార్ గౌడ్ శుక్రవారం ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా మీదుగా వెళ్లే జాతీయ రహదారుల ప్రస్తుత పరిస్థితులు, అభివృద్ధి పనులు మరియు కొత్త ప్రాజెక్టుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. సంగారెడ్డి -- నాందేడ్ -- అకోల మార్గంగా సాగుతున్న చీఎ-161 రహదారి ప్రాంతీయ రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని రవి కుమార్ గౌడ్ తెలిపారు. తెలంగాణ--మహారాష్ట్ర మధ్య వాణిజ్య, రవాణా సంబంధాలు



బలోపేతం కావడంతో పాటు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గిందని మంత్రి గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాణంలో ఉన్న నిజాంపేట్ -- నారాయణఖేడ్ -- బీదర్ జాతీయ రహదారి (చీఎ-161బీ) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ రహదారి పూర్తయితే వెనుకబడిన నారాయణఖేడ్ ప్రాంతానికి కర్ణాటకలోని బీదర్ వరకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని వివరించారు. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన రవి కుమార్ గౌడ్‌ను మంత్రి గడ్కరీ అభినందించారు. ప్రజా సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి చురుగ్గా తీసుకురావాలని సూచించారు. సంగారెడ్డి జిల్లాలో రహదారుల అభివృద్ధికి తమ శాఖ నుంచి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# హలో తెలంగాణ ఉద్యమకారుడ చలో హైదరాబాద్


**కోదాడ, ఏప్రిల్ 17 (మీడియా టుడే)-:**
హైదరాబాదులో తెలంగాణ ఉద్యమకారుల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం కోదాడ పట్టణంలోని స్థానిక అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద కోదాడ నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ మాట్లాడుతూ శనివారం హైదరాబాద్ తార్నాక మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ నందు జరగబోవు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం సభను విజయవంతం చేయాలని కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి తెలంగాణ ఉద్యమకారులకు పిలుపునిస్తూ ప్రతి మండలం, ప్రతి గ్రామం నుంచి తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో రావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కోదాడ మండల అధ్యక్షులు కోళ్లూరి వెంకటేశ్వర్లు, మునగాల మండల అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, అనంతగిరి మండల అధ్యక్షులు ధారావత్ సైదులు, తొలి దశ మలిదశ ఉద్యమకారులు ఏనుగుల యల్లేశ్వరరావు,



మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎస్ కే మీరా, బొమ్మకంటి వీరబాబు, కరుణాకర్, మండవ నాగేశ్వరరావు బొంత శివాజీ, ముక్కు రాములు,ఆదిమల్ల రాజశేఖర్, రాజు, ఆనంద్, గోపికృష్ణ, సైదులు, సత్యనారాయణ, ఎండి హుస్సేన్ అలీ, సుదర్శన్, తిరుమలరావు, బాలిబోయిన ఏడుకొండలు, కే నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన గెజిటెడ్ జేఏసీ

**మర్కుక్ ఏప్రిల్ 17 (మీడియా టుడే)**
తెలంగాణ గెజిటెడ్ అధికారుల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం మార్కుక్ మండల తహసీల్దార్ సరిత ని కలిసి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల పెండింగ్ సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగింది. ప్రధాన డిమాండ్లు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. పెన్షనర్లకు రావాల్సిన ఇతర ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో చెల్లించాలి. హెల్త్ కార్డులను మే నెలలో మంజూరు చేయాలని కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ఓపిఎస్ పునరుద్ధరించాలి. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మా సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరుతున్నాము. ఈ




కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిఆర్ టియు మార్కుక్ మండల అధ్యక్షులు రేబల్లి. శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి తుమ్మకుమార్ టిపిటిఎఫ్ అధ్యక్షులు బాల్ రెడ్డి యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి మల్లేశం ఎస్ జిటియు ప్రధాన కార్యదర్శి కమలాకర్ రెడ్డి ఉపాధ్యాయులు నరసింహులు సరితా దేవి రమణారావు షాబుద్దీన్ సృజన గణేష్ శ్రీనివాస్ రెడ్డి బాలకిషన్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిదిలో అవకతవకలు

# పొదుపుకు భద్రతకరువు

**మహిళా సాధికారికతకు మచ్చగా మారుతున్న శ్రీనిది**

**మంచిర్యాల జిల్లా లో 6 కోట్ల 17 లక్షల రూపాయలు దుర్వినియోగం**

**ఆర్పీల నుండి టిఎంసిలు, ఆర్ ఎం వరకు ముడుపులు అందుతున్నాయని సమాచారం**

**ఒక్క లోనిప్పిస్తే 5 వేలు హుండీలో వేయాల్సిందే**

**ప్రతీ పనికి సర్వీస్ టాక్స్ కట్టాల్సిందే**

**మంచిర్యాల జిల్లాలో పట్టణ సమాఖ్యల్లో 2 ముందంజ**

**మిగతా ఐదింటిలో అధిలారుల పర్యవేక్షణ కరువై బాకీపడ్డ శ్రీ నిధులు**

**జిల్లా కార్యాలయానికే పరిమితమైన ఆరెం, కాలయాపన చేస్తున్నట్లు గుసగుసలు**

**సిబ్బంది కొరతవల్ల ఉన్నవారిపై పడుతున్న పనిభారం**

**స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణలోకి వచ్చినా, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే**

**అమాయక మహిళల పేరుతో లక్షలు దండుకుంటున్న ఆర్పీలు,వివో ఏలు**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి/ మీడియా టుడే , ఏప్రిల్ 17 2026:**
మహిళా సాధికారికతకు బలం చేకూర్చాల్సిన స్వయం సహాయక బృందాల పొదుపు పథకం శ్రీనిధి తీవ్ర అవినీతికి అవినీతికి పాలవుతుంది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం, ప్రస్తుతం అవకతవకలు, దుర్వినియోగ ఆరోపణలతో విమర్శల కేంద్రంగా మారింది. మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ మంచిర్యాల, క్యాతనపల్లి లక్సెట్టిపేట, , చెన్నూరు, మందమర్రి, బెల్లంపల్లి పట్టణ సమాఖ్యల్లో జరిగిన సోషల్ అడిట్లో సంచలన విషయాలు బయటపడినట్లు తెలుస్తోంది. నస్పూర్ పట్టణ సమాఖ్య లో 2 కోట్ల 22 లక్షల31వేల పైన, మంచిర్యాల పట్టణ సమాఖ్యలో 1 కోటి 70 లక్ష 41 వేల పైన,బెల్లంపల్లి పట్టణ సమాఖ్యలో 1 కోటి 40 లక్ష 71 వేల పైన , క్యాతనపల్లి పట్టణ సమాఖ్యలో 50 లక్షల 26 వేల పైన, లక్షెట్టిపేట పట్టణ సమాఖ్యలో26 లక్షల 42 వేల పైన నిధులు గల్లంతైనట్లు అధికారులు చెప్తున్నారు. మహిళల సంఘాల పేరుతో తీసుకున్న రుణాలు బ్యాంకులకు చెల్లించకుండా మళ్లించబడ్డాయన్న విషయం స్థానికుల్లో అందోళన కలిగిస్తోంది. స్వయం సహాయక సంఘాల మహిళలు అభివృద్ధి చెందాల్సిన స్థలంలో, వారి పేర్లనే ఉపయోగించి నిధులు దుర్వినియోగం చేయడం మహిళా సాధికారికత లక్ష్యానికే విరుద్ధమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీఓఏల నుంచి పైస్థాయి అధికారుల వరకు పర్యవేక్షణలో లోపాలు కళ్లకు కట్టినట్టుగా కనబడుతున్నాయి వ్యవస్థపరమైన నిర్లక్ష్యం సిబ్బంది కొరత అనేవి కళ్ళముందే కనబడుతున్నాయి. ఏప్రిల్ మొదటివారంలో నిర్వహించిన సోషల్ అడిట్పై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పారదర్శకంగా నిర్వహించిన ఆడిట్ లో ఆరున్నర కోట్ల నిధులు బాకీ పడ్డట్టుగా బయటపడిందని పై అధికారులు చెబుతున్నారుఈ




దుర్వినియోగానికి గల కారణాలేంటి అనేవి అధికారుల సమాధానాల్లో స్పష్టత లేకపోవడం ప్రజల్లో అనిశ్చితిని పెంచుతోంది. 4 పట్టణ సమాఖ్యలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు స్పష్టంగా తెలిసినా జిల్లాలోని ప్రత్యేక అధికారి దీనిపై ఏం చర్యలు తీసుకుంటారు అని పొదుపు సంఘాల సభ్యులు తీక్షణంగా ఎదురు చూస్తున్నారు.సీసీ, టీఎంసీ, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ లలో కొందరి నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం కారణంగానే ఇప్పుడు అవకతవకలు మరింత విస్తరించాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒక సభ్యురాలికి లోన్ కావాలంటే సుమారు 5వేల వరకు ముడుపులు చెల్లించకుండా తప్పడం లేదని కొందరు సభ్యులు వాపోతున్నారు. సంఘబంధం సభ్యులైన మహిళలే ఈ వ్యవహారంలో అసలు బాధితులుగా మారుతున్నారు. వారి పేరుతో తీసుకున్న రుణాలు సరైన విధంగా వినియోగం కాకపోవడంతో, తిరిగిచెల్లింపుల భారాన్ని వారే మోస్తున్న పరిస్థితి నెలకొంది. ఇది మహిళల ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీసే అంశంగా మారింది. మహిళా సాధికారికత పేరుతో ప్రవేశపెట్టిన పథకం నేలమట్టం కావడం ప్రభుత్వ అమలు యంత్రాంగంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే, ఈ పథకం పట్ల ప్రజల విశ్వాసం పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంది .జిల్లాలోని 6 క్లస్టర్లలో మందమర్రి,చెన్నూరు 96 శాతం అప్పులు,రికవరీ ఉందని,మిగతా 4 క్లస్టర్లలో ఎందుకు రికవరీ చేయడంలేదు?దీనికి ఆర్పిలకు టీఎల్సీలు, అసిస్టెంట్ మేనేజర్లు, ఆర్ ఎం వరకు వారికి సహకరిం చడం వల్లే ఈ శ్రీనిధి నిధుల్లో గొల్లమాల్ జరుగుతున్నాయని కిందిస్థాయి మహిళా సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాలోని సంబంధిత ప్రత్యేక అధికారి వెంటనే స్పందించి దుర్వినియోగానికి పాల్పడ్డ నిధుల్ని తిరిగి మహిళలకు అప్పగించేలా చూడాలని దుర్వినియోగానికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మారింది.మహిళలు డిమాండ్ చేస్తున్నారు. మహిళా సాధికారి కతకు ప్రతీకగా నిలవాల్సిన శ్రీనిధి పథకం, అవినీతి ఆరోపణలతో కలుషితమవుతుండటం ఆందోళనకర విమర్శలు వెల్లువెత్తు తున్నాయి ఈ ప్రశ్నలకు తెరదించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బాధిత మహిళలు కోరుతున్నారు.

## “నో హెల్మెట్ నో ఎంట్రీ “ తీర్మానం కాపీలను కలెక్టర్ కి అందజేసిన సర్పంచులు




**కోదాడ, ఏప్రిల్ 17 (మీడియా టుడే)-:**
సూర్యాపేటలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రం నందు జిల్లా స్థాయి రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమంలో తెలంగాణ జైళ్ల శాఖ డిజిపి సౌమ్య మిశ్రా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్, ఎస్పీ నరసింహ జిల్లా సర్పంచ్ లు అందరూ గ్రామపంచాయతీ ముఖ ద్వారంలో “నో హెల్మెట్ నో ఎంట్రీ “ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ నందు తీర్మానం చేసిన కాపీలను అందజేసినారు ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి దొరకుంట సర్పంచ్ పాలకి సురేష్, అడ్లూర్ సర్పంచ్ మంగలి తండా సర్పంచ్ ధరావత్ బాబ్జి లు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు గోడ పత్రిక ఆవిష్కరణ.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్17(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సహకారంతో రూపొందించిన ఈ గోడ పత్రికను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సామాజిక దురాచారమని, బాలల భవిష్యత్తును దెబ్బతీసే ఈ సమస్యను సమూలంగా నిర్మూలించేందుకు అందరూ కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు జరగడం వల్ల బాలికలకు శారీరక, మానసిక సమస్యలు తలెత్తుతాయని, మాతా-శిశు మరణాల ప్రమాదం పెరుగుతుందని హెచ్చరించారు.బాలల పరిరక్షణ కోసం గ్రామస్థాయిలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సమ్మక్క డిపిఎం, నర్మద డీపీఎం, అనురాధ ఏపిఎం ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ మోహన్ , మాన్సింగ్,జ్యోతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## చలించండి.. సమస్యలపై చర్చించండి

**లేకుంటే ఉద్యమం మరింత ఉధృతం..**

**తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ..**

**10వ రోజు సమ్మెలో మోకాళ్ళ మీద నిల్చుని నిరసన**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతి పత్రం..**



సమస్యలు ఉన్నాయి.. తీర్చమని కోరుతున్నాం.. పది రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నాం.. ఇకనైనా చర్చలకు పిలవండి.. చలించండి.. లేకుంటే సమ్మె మరింత ఉధృతం చేస్తాం.. అంటూ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు హెచ్చరించారు. షాద్ నగర్ డివిజన్ కమిటీ చైర్మన్ కావలి ఆంజనేయులు యాదవ్, కన్వీనర్ పటేల్ ప్రభాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో పదవరోజు మోకాళ్ళ మీద నిల్చొని ఆందోళన చేశారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం తమను చర్చలకు పిలిచినా రాలేదని అబద్ధం చెప్తుందని, తమను ఎవరు చర్చలకు పిలవలేదని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. ప్రభుత్వం గానీ, యాజమాన్యం గాని చర్చలకు పిలిస్తే పాల్గొని తమ సమస్యలను వారికి విన్నవించుకుంటామని స్పష్టం చేశారు. ఇలాగే మొండిగా వ్యవహరిస్తే సమ్మెను మరింత ఉధృత చేస్తామని హెచ్చరించారు.

**ప్రభుత్వం దృష్టికి కార్మికుల సమస్య..**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ తమ సమస్యలపై చేస్తున్న ఆందోళనను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. తమ సమస్యలపై ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందించిన నాయకులకు ఈ మేరకు ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఎవరికీ అన్యాయం చేయదని, కొంత ఆలస్యం జరిగినప్పటికీ కార్మికుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు..

# ఉద్యోగుల సమస్యలపై టీజీఈజేఏసీ ఆగ్రహం

## సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం



నారాయణఖేడ్:
దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు.రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, న్యాయబద్ధమైన డిమాండ్లు అమలుకు నోచుకోవడం లేదని జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని సమస్యలు పరిష్కారం అయినప్పటికీ, మిగతా సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ అంశాలను ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన లభించలేదని తెలిపారు.ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో డివిజన్, మండల కేంద్రాల్లో ఆర్డీఓలు, తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించారు.ప్రధాన డిమాండ్లు:జూన్ 2 నాటికి పీఆర్సీ అమలురిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌హెల్త్ కార్డుల తక్షణ అమలుసీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరణ2004 సెప్టెంబర్ 1కు ముందు నోటిఫికేషన్ ఉద్యోగులకు ఓపీఎస్ అమలుపెండింగ్ డీఏల విడుదలవీఆర్ఏల సమస్యల పరిష్కారంఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పనసాధారణ బదిలీల చేపట్టడంఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికఈ కార్యక్రమంలో తహసీల్దార్ హసీనా బేగం, టీజీఈజేఏసీ నాయకులు చంద్రశేఖర్, చంద్రకాంత్, వినయ్, రతన్, కిరణ్, జగదీశ్, రంజిత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో రోజా క్రియేషన్స్ ఆధ్వర్యంలో

# ఘనంగా చార్లీ చాప్లిన్ జన్మదిన వేడుకలు

## మీడియా టుడే ప్రతినిధికి జర్నలిస్టు సేవా పురస్కారం

**మందమర్రి /మీడియా టుడే,ఏప్రిల్ 17,2026:**
రోజా క్రియేషన్స్ వరంగల్ అధినేత ఆలేటి శ్యాంసుందర్ మీడియా టుడే మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ కుమార్ కు జర్నలిస్టు సేవా పురస్కారాన్ని అందించారు.తెలంగాణా రాష్ట్ర భాషా సాంస్కృతిక సహకారంతో హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో గురువారం రాత్రి రోజా క్రియేషన్స్ వరంగల్ వారు చార్లీ చాప్లిన్ 137వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవ లందించిన వారికి సన్మాన సత్కారాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, సినీ నటులు శివారెడ్డి జబర్దస్త్ ఫెమ్మ్ రాకేష్, సుజాత వచ్చేశారు .రోజా క్రియేషన్స్ వరంగల్ అధినేత ఆలేటి శ్యాంసుందర్ శివారెడ్డి లు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా చార్లీ చాప్లిన్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తూ వివిధ రంగాల్లో వారికి కళాకారులకు ప్రత్యేకంగా హాస్య కళాకారులకు పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా సన్మాన సత్కారాలు చేస్తూ సేవలు అందిస్తున్నానని తెలిపారు . ఈనాటి సన్మాన కర్త తేళ్ల విజయ్ కుమార్ గత 38 సంవత్సరాలుగా కళా రంగంలో సేవలు అందించారని 15 సంవత్సరాలుగా సీనియర్ జర్నలిస్టుగా సేవలందిస్తున్నారని కొనియాడారు .జబర్దస్త్ ఫ్రేమ్ రాకేష్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం తాను రోజా క్రియేషన్స్ బ్యానర్లు మిమిక్రీ ఆర్టిస్ట్ గా




ప్రదర్శనలు ఇచ్చానని నా ఎదుగుదలకు ఈ సంస్థ ప్రోత్సాహమే కారణమని, తానేన్నడు మరువలేనని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు కళాకారులు రచయితలు జర్నలిస్టులు ఇతరత్రాలవారికి సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు మైమ్ కళాధర్ మైమ్ మధు ఇతర కళాకారులు పాల్గొన్నారు.

# ఖేడ్‌లో అక్రమ మద్యం రాజ్యం

## గల్లీ గల్లీ బెల్ట్ షాపుల జాలం! - కోడి కూయకముందే తెరుచుకుంటున్న దుకాణాలు

## -- అధికారుల మౌనం వెనుక మామూలు మత్తు?



**నారాయణఖేడ్**
నియోజకవర్గంలో అక్రమ మద్యం వ్యాపారం అదుపుతప్పుతోంది. గ్రామాలు, తాండాలలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా విస్తరించి, మద్యం ఏరులై పారుతోంది. ఎక్కడ చూసినా ఇళ్లలోనే బార్‌ల తరహాలో మద్యం అందుబాటులో ఉండటం ఆందోళన కలిగిస్తోంది.నిబంధనల ప్రకారం వైన్ షాపులు, బార్లు సమయపాలన పాటించాల్సి ఉండగా, బెల్ట్ షాపులు మాత్రం 24 గంటలూ తెరుచుకుని అక్రమ విక్రయాలు జరుపుతున్నాయి. కోడి కూయకముందే ప్రారంభమయ్యే ఈ దుకాణాలు అర్ధరాత్రి దాకా నిరభ్యంతరంగా కొనసాగుతున్నాయి.గ్రామాల్లోనే కొద్దిపాటి అదనపు ధర చెల్లిస్తే ఏ బ్రాండ్ మద్యం అయినా సులభంగా లభిస్తోందని స్థానికులు చెబుతున్నారు. క్వార్టర్‌పై రూ.10 నుంచి రూ.20 వరకు అదనంగా వసూలు చేస్తూ అక్రమంగా దోపిడీ జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి.ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే... బెల్ట్ షాపుల్లోనే సిట్టింగులు ఏర్పాటు చేసి, బార్ అండ్ రెస్టారెంట్‌ల మాదిరిగా చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లెట్ వంటి ఆహార పదార్థాలు అందిస్తున్నారు. దీంతో యువత మద్యం వైపు మరింతగా ఆకర్షితమవుతోంది.వైన్ షాపుల నుంచే ఆటోలు, ద్విచక్ర వాహనాలపై కాటన్‌ల కొద్దీ మద్యం బెల్ట్ షాపులకు తరలిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్సైజ్ శాఖ పూర్తిగా నిద్రావస్థలో ఉందని ప్రజలు మండిపడుతున్నారు.ఇంకా, కర్ణాటక నుంచి కల్తీ మద్యం తెచ్చి విక్రయిస్తున్నారన్న ప్రచారం స్థానికుల్లో భయాందోళనలకు దారితీస్తోంది. ఇలాంటి మద్యం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడే ప్రమాదం ఉన్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించినా పోలీసు, ఎక్సైజ్ అధికారులు ఫోన్‌లు కూడా లిఫ్ట్ చేయరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామూలు పేరుతో అక్రమాలకు అండగా నిలుస్తున్నారన్న అనుమానాలు బలపడుతున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని బెల్ట్ షాపుల దందాను అరికట్టాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# యువజన కాంగ్రెస్ చలో హైదరాబాద్ కార్యక్రమానికి భారీగా తరలిరండి

## యువజన కాంగ్రెస్ శ్రేణులకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్ పిలుపు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఏప్రిల్ 18వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న మహాధర్నా కార్యక్రమానికి జిల్లాలోని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి భారతదేశంలో యువకులు, కార్మికులు, కర్షకులు రోడ్డున పడ్డారని,ఈరోజు ఈ దేశానికి వెన్నుముక అయినటువంటి రైతుల పొట్ట కొట్టి, వారిని రోడ్లపైకి లాగే విధంగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాతో చీకటి ఒప్పందాలు చేసుకొని అమెరికా యొక్క వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల



ఎత్తివేసారని, దీనివలన భారతదేశంలో రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని, భారత్ అమెరిక చేసుకున్న ఇండో అమెరికన్ డీల్ ను వ్యతిరేకిస్తూ రేపు ఉదయం 10 గంటలకు హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ఉన్న ధర్నా చౌక్ లో వేలాదిమంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సాయికుమార్ అన్నారు .ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారువైస్ ప్రెసిడెంట్ బెజ్జం బాల గంగాధర్ జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ కోఆర్డినేటర్ బెల్లం సాయితేజ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ జంగం రాజేష్ అంబటి ఈశ్వర్ చల్లగుండ్ల సాయితేజ కొణిజర్ల మండలం అధ్యక్షుడు ముత్తారం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పంది రాజు గౌడ్ బెజ్జం నవీన్,వై .సతీష్ ,రఘురాం,రామకృష్ణ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# విలీనం డిమాండ్‌తో ఆర్టీసీ కార్మికుల గర్జన

## - ఏప్రిల్ 22 నుంచి సమ్మెకు సిద్ధం




**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 17,మీడియా టుడే.**

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట డిపో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే ఈనెల 22వ తేదీ నుంచి సమ్మె ప్రారంభిస్తామని జేఏసీ స్పష్టం చేసింది. శుక్రవారం సమ్మె సన్నాహక కార్యక్రమంలో భాగంగా వరంగల్ రీజియన్ జేఏసీ నాయకుల సమక్షంలో నర్సంపేట డిపో ప్రధాన ద్వారం వద్ద కార్మికులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. "ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి", "పెండింగ్‌లో ఉన్న 2021, 2025 పీఆర్సీలను వెంటనే ప్రకటించాలి", "సమ్మెకు సిద్ధం" వంటి నినాదాలతో డిపో ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు గొలనకొండ వేణు మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాత్రమే కార్మికులు కోరుతున్నారని తెలిపారు. ఇప్పటికే 90 శాతం పూర్తయిన ఆర్టీసీ విలీన ప్రక్రియకు ప్రభుత్వం అపాయింటెడ్ డేట్ ప్రకటించడంలో ఎందుకు ఆలస్యం జరుగుతోందో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. 28 నెలలు గడిచినా కార్మిక సమస్యలు పరిష్కారం కానందుకు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎందుకు విస్మరిస్తోందని వేణు విమర్శించారు. కార్మికులకు సమ్మె చేయాలనే ఉద్దేశం లేదని, అయితే సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదని హెచ్చరించారు. సమ్మె నివారణ బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని స్పష్టం చేశారు. ఇతర నాయకులు శ్రీకాంత్, పాలన్, రవి మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం విజయవంతం కావడంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కష్టసమయంలో కూడా సేవలను నిలిపివేయకుండా ప్రజలకు సేవలందిస్తున్నామని తెలిపారు. చిన్న చిన్న కారణాలతో ఉద్యోగాలు కోల్పోతున్నా విధులు నిర్వర్తిస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీలను వెంటనే అమలు చేసి కార్మిక కుటుంబాలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజియన్‌కు చెందిన శ్రీనివాస్, ఓరుగంటి కొమ్మాలు, శంకరయ్య, ఏడీసీలు రఘువీర్, ఆకుల స్వామి, మంచిక మల్లికార్జున్, బొడిగె రాజు, బత్తుల శ్రీనివాస్, వేమునూరి గణేష్, బూర ప్రవీణ్ కుమార్, మంద రాజు, శ్రీలత, రాజేశ్వరి, సాంబయ్య, చారీ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి

### ఘనంగా మల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు




**కొత్తూర్ ఏప్రిల్ 17 ( రంగారెడ్డి మీడియా టుడే ప్రతినిధి)**

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకొని దేశంలోనే గర్వించదగ్గ వ్యక్తులుగా ఉండాలని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అవరోధించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన పలువురు విద్యార్థులకు, సాంస్కృతిక కార్యక్రమాలలో విజయం సాధించిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి,స్వాతి రాజేష్,హెడ్మాస్టర్ ఉషారాణి, నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి, ఎం భరత్ రెడ్డి,ఎస్ అంజిరెడ్డి, ఎస్ కృష్ణారెడ్డి,ఎస్ కమల్ రెడ్డి, చిర్ర దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వృద్ధుడు ఆత్మహత్య

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 17** : కొత్తగా నిర్మించుకున్న ఇల్లే ఆ వృద్ధుడి పాలిట శాపమైంది. అప్పుల బాధ తాళలేక మనస్తాపానికి గురై తన నూతన గృహంలోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన బోయిన్ పల్లి మండలంలోని వరదవెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వరదవెల్లి గ్రామానికి చెందిన వల్లంపట్ల ఎల్లయ్య (71) గత కొంతకాలంగా నూతన గృహాన్ని నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చుల వల్ల ఆయన భారీగా అప్పుల పాలయ్యాడు . ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో తీవ్ర



మనోవేదనకు గురైన ఎల్లయ్య, జీవితంపై విరక్తి చెంది. శుక్రవారం తెల్లవారు జామున తన కొత్త ఇంటి మెట్ల వద్ద లుంగీతో ఉరివేసుకొని ప్రాణాలు తీసుకున్నారు. మృతుడి కుమారుడు వల్లంపట్ల దుర్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు బోయిన్ పల్లి ఎస్ఐ ఎన్. రమాకాంత్ వెల్లడించారు. ఎల్లయ్య మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి

# దరఖాస్తులు పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 17, 2026:**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూమి అభివృద్ధిలో భాగంగా వెంచర్ల ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హాజీపూర్ మండలం వేంపల్లి, మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతాలలో వెంచర్ ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులకు సంబంధించి భూమిని హాజీపూర్ మండల తహసిల్దార్ పుష్పలత, పట్టణ ప్రణాళిక అధికారి సంపత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వెంచర్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో



పరిశీలించి రికార్డులను సరిచూసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గూడెం గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ అందజేసిన జీపీఎల్-5 క్రీడాకారులు

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, ఏప్రిల్ 17**

చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో జీపీఎల్-5 క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులు సేవా భావంతో ముందుకు వచ్చి గ్రామానికి ఫ్రీజర్ బాక్స్‌ను అందజేశారు. సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫ్రీజర్ బాక్స్‌ను గ్రామ పంచాయతీకి అధికారికంగా అప్పగించారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ, గ్రామంలో ఎవరైనా ఫ్రీజర్ బాక్స్ కోసం బయటకు వెళ్లి కిరాయి పెట్టే అవసరం లేకుండా, గ్రామంలోనే ఉచితంగా అందుబాటులో ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి యువతీ యువకులు ఐక్యంగా




ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. పోటీ ప్రపంచంలో విద్యాబుద్ధితో పాటు సామాజిక బాధ్యతతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మోసమోని శివ, గొందిపర్ల బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి విక్రమ్ యాదవ్, గ్రామ పెద్దలు క్యాథూరి రాముడు, సింగోటం బాలస్వామి, రొడ్డ బిచ్చన్న, కొత్త సత్యమయ్య, చిన్న నరసింహ, రోడ్డ వెంకటయ్య, బీరయ్య పాల్గొన్నారు. యువతలో భగవాన్ సాగర్, బత్తుల చంద్రశేఖర్, రాజకుమార్, బత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**మీడియా టుడే మధిర:**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను అధికారులు రాజకీయ ప్రముఖుల సమక్షంలో శుక్రవారం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఎర్రుపాలెం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం లబ్ధిదారులు 39 మందికి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. ఎస్సీలు 18 మైనార్టీలు నాలుగు బీసీలు 17 మందికి ఒక్కొక్కరికి లక్ష116 చెక్కులను ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు సర్పంచ్ అశ్విని చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఆర్థికంగా కుటుంబానికి భరోసాగా ఉంటుందని కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. మహిళలకు అనేక సదుపాయాలు ప్రభుత్వం కల్పించిందని వాటిని దుర్వినియోగం పరచుకోకుండా కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో తాసిల్దార్ మన్నే ఉషా శారద, ఆర్ఐ రవికుమార్, స్థానిక సర్పంచి నంద్రు అశ్విని, ఎంపీ ఓ గంధం శ్రీలక్ష్మి, రాజకీయ ప్రముఖులు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ,లబ్ధిదారులు జిపిఓలు, తదితరులు పాల్గొన్నారు

## మదిర రివర్ ఫ్రంట్ అభివృద్ధికి రూ. 9 కోట్లు మంజూరు

### మధిర పట్టణాభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది

**మీడియా టుడే మధిర:**



పట్టణ సుందరీకరణ పనుల కోసం మరో కీలకమైన ప్రక్రియకు అడుగు పడింది. మధిర పట్టణ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అపర భగీరథుడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృషితో రివర్ ఫ్రంట్ అభివృద్ధికి రూ. 9 కోట్ల మంజూరు చేయడం జరిగింది. వైరా నది కరకట్ట పక్కన ఈ ప్రాజెక్టు అమలు ద్వారా మధిర పట్టణానికి కొత్త శోభ చేకూరినట్లు మున్సిపల్ చైన్ పర్సన్ సామినేని సుజాత శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. దీని ద్వారా ప్రజలకు విశ్రాంతి వినోదం కోసం ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతూ పర్యటక అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకంగా మారిందని ఆమె తెలిపారు. శ్వాస ధ్యాసగా మధిర అభివృద్ధి కొరకు అధిక నిధులు హెచ్చించటం పట్ల భట్టి విక్రమార్కకు మున్సిపల్ చైర్ పర్సన్ పుర జనుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు

## దివ్యాంగులకు స్కూటీలు, అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి**



రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లిలో గల తన నివాసం వద్ద ఐ.సి.డి.ఎస్ (×జఱూ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లిఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజేంద్రనగర్ మండలానికి సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ సంక్షేమ ఫలాలను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. లి లిదివ్యాంగులకు భరోసాలి నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగుల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేసిన లిత్రీ వీలర్ స్కూటీలనులి ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు మరియు డిజిటల్ రిపోర్టింగ్ కోసం మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు కొత్త మొబైల్ ఫోన్లనులి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలు, దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, లబ్ధిదారులు ఈ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### - సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్17(మీడియా టుడే):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతింటోందని ఆయన విమర్శించారు. జిల్లాలో వివిధ సమస్యలపై పలుమార్లు అర్జీలు సమర్పించినా పరిష్కారం లేకపోవడం దారుణమని అన్నారు. ప్రజావాణి వంటి కార్యక్రమాలు కేవలం అర్జీలు స్వీకరించడానికే పరిమితమయ్యాయని పేర్కొన్నారు. నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న ఫైళ్లపై అధికారులు స్పందించడం లేదని విమర్శించారు .సామాన్య ప్రజలు తమ హక్కుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, అధికారుల జవాబుదారీతనం కనిపించడం లేదని అన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. లేదంటే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని, అవసరమైతే కలెక్టరేట్ ముట్టడికి కూడా సిద్ధమని హెచ్చరించారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## టిఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ పారనంది పరమేశ్వర్

**మందమర్రి / మీడియా టుడే, ఏప్రిల్ 17 2026:**



టిఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ జిల్లా చైర్మెన్ గా పట్టణానికి చెందిన పారనంది పరమేశ్వర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కర్నంగి మత్స్యరాజు, నేషనల్ డైరెక్టర్ రావుల తిరుపతయ్య లు శుక్రవారం పరమేశ్వర్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన అసోసియేషన్ జాతీయ, రాష్ట్ర, నాయకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మానవ హక్కుల పరిరక్షణకు, అవినీతికి వ్యతిరేకంగా సంఘాన్ని బలోపేతం చేస్తూ, ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఆర్‌టి ఏ నెంబర్‌ను పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 17**






జగిత్యాల పట్టణానికి చెందినకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్టిఏ మెంబర్ కమటాల శ్రీనివాస్ తల్లి గారు మరణించగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్ ,ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ,డిసిసి అధ్యక్షులు నందయ్య తదితరులు పరామర్శించారు . .వారి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల. వాణి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్,పిసిసి సభ్యులు గిరి. నాగ బూషణం, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, మన్సూర్, బింగి రవి,మానపురి. మహేష్,వీరబత్తిని. శ్రీనివాస్,ముకేశ్ ఖన్నా, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వేబ్రిడ్జ్ మోసం రైతుల కష్టానికి నష్టం

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 17 )**



వేబ్రిడ్జ్ మోసంతో రైతుల కష్టానికి నష్టం వాటిల్లిన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం తాళ్ళ మల్కాపురం గ్రామంలోని వేబ్రిడ్జ్ మోసం వెలుగులోకి వచ్చింది. తూకం వేయడంలో అవక తవకలు జరుగుతు న్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.వెలిదండ గ్రామానికి చెందిన గండు సతీష్ ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట పైరు బోరెంలో పోసుకుని తాళ్ల మల్కాపురం శ్రీ వెంకటేశ్వర వెయిట్ బ్రిడ్జి లో వేమెంట్ పెట్టగా 4440 కాంటా వచ్చింది.అక్కడ నుంచి మిర్యాలగూడ వైష్ణవి మిల్లుకి పోగా అక్కడ కూడా వేమెంట్ పెట్టడంతో 4560 కాంట వచ్చింది.120 కేజీలు తక్కువ రావడంతో రైతు శ్రీ వెంకటేశ్వర వెయిట్ బ్రిడ్జి యాజమాన్యం యమగాని అనిల్ ని అడిగితే మా ఇష్టం మా దగ్గర అలానే వస్తుంది క్వింటా కాకపోతే మూడు క్వింటాలు తేడ వస్తుందని రైతుతో దురుసుగా ప్రవర్తించడని రైతు ఆందోళన వ్యక్తం చేశాడు.ఈ మోసం కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు. ఎంతో కష్టపడి పండించిన ధాన్యానికి సరైన ధర రావాల్సిన చోట,తూకం లోపాల వల్ల నష్టం వాటిల్లుతుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకున్న కానీ శ్రీ వెంకటేశ్వర వెయిట్ బ్రిడ్జి తీరు మారడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే వేబ్రిడ్జ్‌పై తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ఇంటికి సురక్షితంగా చేరవచ్చు

**మంచిర్యాల డిసిపి భాస్కర్**

**మందమరి టోల్ ప్లాజా వద్ద రోడ్డు భద్రత, ప్రాణాలను కాపాడే**

**గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహనా**



**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 17, 2026:**

"అరైవ్ అలైవ్ " కార్యక్రమ షెడ్యూల్‌లో భాగంగా ఈరోజు మందమర్రి టోల్ ప్లాజా వద్ద రోడ్డు భద్రతపై, గోల్డెన్ అవర్, సీపీఆర్ పై ప్రత్యేక శిక్షణ, అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, డాక్టర్స్ ముఖ్య అతిథిలు గా హాజరై, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల బాధ్యతపై ముఖ్యమైన సూచనలు చేశారు. వైద్య నిపుణులు సీపీఆర్ చేసే విధానాన్ని ప్రాక్టికల్‌గా చూపించి, ప్రజలకు, డ్రైవర్లకు శిక్షణ ఇచ్చారు. పలు వైద్య నిపుణులు ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలపై అవగాహన కల్పించారు.డీసీపీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి "గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే మొదటి ఒక గంటలో సరైన వైద్య సహాయం అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. డ్రైవర్లు, ప్రయాణికులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, ప్రమాదం జరిగినప్పుడు బాధితులను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడటంలో సీపీఆర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.గుండె ఆగిపోయినప్పుడు లేదా శ్వాస ఆగినప్పుడు వెంటనే సీపీఆర్ చేయడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు , ప్రాణం విలువపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు వినూత్నంగా యమధర్మరాజు , చిత్రగుప్తుని వేషధారణలో ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఎదురయ్యే ప్రమాదాలు, ప్రాణ నష్టం గురించి స్పష్టంగా వివరించారు.డీసీపీ చేతుల మీదుగా రోడ్డు సైడ్ షాప్ కీపర్స్, డ్రైవర్స్ కి ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్స రమేష్, సర్కిల్ ఎస్ఐలు ఆంజనేయులు, గంగారాం, శ్రీధర్, నరేష్, డాక్టర్స్ సిదార్థ్, శైలేష్ పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 17, 2026:**

వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషంట్ రిజిస్టర్, మందుల నిల్వలు, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రిలో కొనసాగుతున్న పోస్టుమార్టం పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యను పరిశీలించి మరింత పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ తేజస్విసూర్య దిష్టిబొమ్మ దగ్ధం

**నడిగూడెం, ఏప్రిల్ 17 (మీడియా టుడే):**

తెలంగాణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బెంగళూరు బిజెపి ఎంపీ తేజస్వి సూర్యను ఎంపీ పదవి నుండి తొలగించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పార్లమెంటులో మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు పై జరిగిన చర్చ సందర్భంగా బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా గురువారం మండల కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కాసాని గోపీనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ విభజన పాకిస్తాన్ భారత్ విభజన కంటే దారుణంగా ఉందని తెలంగాణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపీ వెంటనే తెలంగాణ ప్రజలకు బేసరతుగా క్షమాపణలు చెప్పాలని కోరారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా, 1600 తెలంగాణ బిడ్డల బలిదానాన్ని కించపరిచే విధంగా తెలంగాణపై తెలంగాణ ప్రజలపై బిజెపి మొదటి నుంచి చిన్న చూపు చూస్తుందని వారన్నారు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో తెలంగాణ నుండి ఒక్క ఎంపీ సీటు కూడా సాధించలేరని గోపీనాథ్ వ్యాఖ్యానించారు బిజెపి ఎంపీ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ బిజెపి మంత్రులు



కిషన్ రెడ్డి బండి సంజయ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు వెనకేసుకురావడం దారుణమన్నారు.తెలంగాణ ప్రజలకు తెలంగాణ బిజెపి నేతుల క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్న లింగయ్య, గుండు మహేంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డి, గుండు శ్రీనివాస్ ఏపూరి సుధీర్ గుండు చిన్న శ్రీను, కాసాని వెంకన్న, ఎండి మౌలానా, బీరవెల్లి తరుణ్ రెడ్డి, కత్తి విజయ్, గుండు విజయ రామారావు, శ్రీరాముల శ్రీను, ఎన్ఎస్ యుఐ,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల 11వ రోజు నిరసన



**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 17, 2026:**

సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల వారి న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని వెంటనే విధులకు తీసుకోవాలని చేస్తున్న పోరాటానికి ప్రజలతో పాటు కార్మికులు ప్రజా సంఘాలు కూడా పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్నారన్నారు.11వ రోజు శాంతి గానీ లాంగ్వార్ ప్రాజెక్టు వద్ద ప్లాకారులతో నిరసన కార్యక్రమం విజయవంతం సాగిందని తెలిపారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ ఎస్సీ కేఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల విషయంలో అధికారులు చూపిస్తున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా రోజురోజుకు ఇటు ప్రజల నుండి అటు కార్మిక వర్గం, గుర్తింపు సంఘంతో పాటు వివిధ కార్మిక సంఘాల నుండి స్వచ్ఛందంగా మద్దతు పలకడానికి రావడం జరుగుతుందని చెప్పారు.యాజమాన్య మొండివైఖరికి, కార్మికుల న్యాయమైన పోరాటానికి ఇదో ఉదాహరణ. యాజమాన్యం తన అవసరాలకు బుజ్జగిస్తూ, అవసరం తీరిన తర్వాత రోడ్డు మీద పడేసే తీరు ఇప్పుడు ప్రజల్లో చాలా చర్చనీయాంశంగా మారుతుందని తెలిపారు. రేపటి రోజుల్లో సంస్థ మనుగడ కోసం భూసేకరణ అవసరమైతే ఈ ప్రజలకు ఏం సమాధానం చెబుతుంది అనేది ఆలోచించుకోవాలి. గత 12 సం"రాలుగా పనిచేస్తున్న 220 కుటుంబాల పొట్టలు కొట్టడంలో వెనుకాడని అధికారులు రాబోయే రోజుల్లో ఇంకా ఎలాంటి పరిణామాలు చేస్తారని సందేహాలు, అనుమానాలు కూడా రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించి, కార్మికులందరినీ యధావిధిగా పాత పద్ధతిలో విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేనియెడల సోమవారం నుండి పోరాటాన్ని తీవ్ర రూపంలో ముందుకు తీసుకపోతామని, దానికి సింగరేణి అధికారులు అలాగే చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్మిక శాఖ మంత్రి పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం సిఐటియుగా హెచ్చరిస్తున్నాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీకూలీలకు రోజు 600 రూపాయల కూలి చెల్లించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ములకలపల్లి రాములు డిమాండ్**



**మునగాల ,ఏప్రిల్ 17 (మీడియా టుడే)-:**

మునగాల మండల పరిధిలోని,కోదండరామాపురం గ్రామంలో జాతీయ ఉపాధిహామీ చట్టం కింద పనిచేస్తున్న కూలీలకు రోజుకు 600 రూపాయలకు చెల్లించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లాఅధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు శుక్రవారం మండల పరిధిలోని కోదండరాంపురం గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి ఆయన కూలీల ఉద్దేశించిమాట్లాడారు, ఈసందర్భంగా ములకలపల్లి రాములు మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వ్యవసాయ కూలీలకు రోజుకు 600 రూపాయల కూలి చెల్లించాలని ఉన్నప్పటికీ అది అమలు జరగట్లేదని ఆయన అన్నారు వేసవిలో తీవ్రమైన ఎండల్లో కష్టపడి పని చేస్తున్న సరైన వేతనం చెల్లించట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వేసవిలో అదనపు కూలి ఇవ్వాలని చట్టంలో ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం దాని అమలు జరపట్లేదని ఆయన అన్నారు,కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీచట్టములో ఉన్న మౌలిక అంశాలను తీసివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధి హామీ చట్టరక్షలకు కూలీలు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు, ఈకార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లాఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, జిల్లాకమిటీ సభ్యులు అరె రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకన్న,ఉపాధి మెట్లు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఐక్యతకు వేదిక ఖమ్మం

**ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం**

**పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి టిజిఈజెఏ సి డిమాండ్**

**ఖమ్మం ఐ డి ఓ సి లో బ్యాడ్జీలతో ఉద్యోగుల భారీ నిరసన.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) ఆవరణలో ఈ రోజు మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సంయుక్త వేదిక టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసిన నేపథ్యంలో, ప్రభుత్వ దృష్టికి ఉద్యోగుల ఆవేదనను తెలియజేసేందుకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా టీజీఈజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలపై పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు సరైన స్పందన రాకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలోని సుమారు 15.25 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ పరిపాలన సమర్థవంతంగా సాగాలంటే ఉద్యోగుల సంక్షేమం అత్యంత కీలకమని, ఉద్యోగులు ప్రభుత్వ అభివృద్ధికి ప్రధాన భాగస్వాములని పేర్కొన్నారు. ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి సరైంది కాదని, సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లు ఇవే:పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ వెంటనే ప్రకటించి అమలు చేయాలి.పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు విడుదల చేయాలి.సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి.ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్యం అందేలా ఈహెచ్ఎస్ ఆరోగ్య కార్డుల సమస్యలు పరిష్కరించాలి.ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, అలాంటి ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని, న్యాయమైన హక్కుల సాధన వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ రోజు ఖమ్మంలో జరిగిన నిరసన కార్యక్రమానికి ఉద్యోగుల నుంచి వచ్చిన విశేష స్పందన రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి సందేశమని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగుల ఐక్యతే తమ బలం అని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఈ సందర్భంగా ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ శ్రీజ కి టీజీఈజేఏసీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు భారీ సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈరోజు జరిగిన నిరసన కార్యక్రమం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం తో పాటు ఖమ్మం ఆర్ డి ఓ ఆఫీస్ సత్తుపల్లి కల్లూరు ఆర్డిఓ ఆఫీస్ ముందు మరియు అన్ని మండల కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఉద్యోగులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఉద్యోగుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజేష్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, అధ్యక్షులు పారుపల్లి నాగేశ్వరరావు, ఎస్.కె రంజాన్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంగళరావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి తాళ్లూరి వేణు పి.ఆర్.టి.యు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, ఎస్జీపిఏటి అధ్యక్షులు పరిస పుల్లయ్య, వెంకటపతి రాజు టిఎస్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, టీజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టి ఎన్ జి ఓ స్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జైపాల్, నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, డాక్టర్ విజయ్ కుమార్, కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న , అస్లాం ఖాన్, పెద్దినేని రాధాకృష్ణ ఏలూరి హరికృష్ణ కోణార్ ,బిక్కు, వెంకటరమణ, కోడి లింగయ్య, రమణ యాదవ్, ఎర్ర రమేష్, లలిత కుమారి, విజయ, మృదుల, రాధికా రెడ్డి,కోటపాటి రుక్మారావు, దిలీప్ కుమార్, శంకర్, విక్కిరాల శ్రీనివాస్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

**ఆసుపత్రి అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం:**

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**




**మణుగూరు, ఏప్రిల్ 17 (మీడియా టుడే ):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌డీఎస్ (హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ) సమీక్ష సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ఆసుపత్రి పనితీరును సమీక్షించారు. సమావేశంలో ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై సవివరంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆసుపత్రి సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అలాగే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎం. గౌరీ ప్రసాద్, ఎంఆర్ఓ నరేష్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలి

**ఐటిడిఏ పీఓ రాహుల్ - వసతి సౌకర్యాలపై అవగాహన కల్పించాలి**



**భద్రాచలం ,ఏప్రిల్ 17(మీడియా టుడే):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాల్లో అడ్మిషన్లు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు.శుక్రవారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా హెచ్ఎంలు, వార్డెన్లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులతో సమావేశమై రాబోయే విద్యా సంవత్సరానికి కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యాలు, యూనిఫాం, మెనూ, క్రీడా సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించాలన్నారు. నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరీక్షలు పూర్తయ్యే నేపథ్యంలో ప్రోగ్రెస్ రిపోర్టులు సిద్ధం చేసి పేరెంట్స్ మీటింగ్ నిర్వహించాలని సూచించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులపై తల్లిదండ్రులు పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. ఈ నెల 20న స్కాలర్‌షిప్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.పాఠశాలల్లో మైనర్, మేజర్ రిపేర్ పనులకు ఎస్టిమేట్లు పంపించాలని, అవసరమైన ఫ్యాన్లు, ట్యాబ్లెట్లు అందజేస్తామని చెప్పారు. బడిబాట కార్యక్రమంలో స్థానిక ప్రజలతో కలిసి ప్రచారం చేపట్టాలని సూచించారు.క్రీడలపై ప్రత్యేక దృష్టితో సమ్మర్ క్యాంప్ నిర్వహించి విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరానికి గ్రీన్ చాక్ బోర్డులు, బెంచీలు అందజేస్తామని, కళాశాలలకు కంప్యూటర్లు సమకూర్చే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.అనుమతి లేకుండా సెలవులు తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన న్యాయవాది

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 17:**



రాయికల్ పట్టణానికి చెందిన కళావతి అనే మహిళకు శాస్త్ర చికిత్స కోసం రక్తం అవసరమని వైద్యులు సూచించగా న్యాయవాది అల్లే పురుషోత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం రక్తదానం చేశారు. తొమ్మిదవ సారి రక్తదానం చేసిన పురుషోత్తంకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయానికి రూ 51000 విరాళం అందజేత

**మర్కుక్ ఏప్రిల్ 17 (మీడియా టుడే)**



మాజీ సీఎం కేసీఆర్ దత్తత గ్రామం ఎర్రవల్లిలో నిర్మాణంలో ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం ప్రతిష్టాపన విగ్రహాల కొరకు కూర రాములమ్మ కృష్ణమూర్తి గార్ల కుమారులు కూర శ్రీనివాస్ మరియు కూర వెంకటేష్ గార్ల దంపతులు 51000 వేల రూపాయలు దేవాలయ నిర్మాణ కమిటీకి అందించి సొంత ఊరిపై వారికి ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ సభ్యులు కమ్మరి బాలరాజ్ మాట్లాడుతూ కూర శ్రీనివాస్ మరియు వెంకటేష్ దంపతుల కుటుంబాలను వీరబ్రహ్మేంద్రస్వామి భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము అని అన్నారు. ఆయన వెంట ఆలయ కమిటీ సభ్యులు ఆనందం చారి నారాయణ చారి గ్రామస్తులు గీసుమల్లేశం తదితరులు ఉన్నారు

# బతికున్నోడిని చంపేశారు

**ఉన్న భూమిని దోచేశారు**

**ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట శివారులో భూ దోపిడీ**

**నిరుపేద రైతు నుంచి అక్రమంగా లాక్కున్న వైనం..**

**తమ భూమి ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటామంటున్న రైతు కుటుంబం..**


**షాద్నగర్ మీడియా టుడే ప్రతినిధి**




పరిధిలోని ఫరూక్నగర్ మండలం ఎల్లికట్టే గ్రామ శివారులో నిరుపేద రైతు.. ఉన్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు.. అలాంటి రైతు భూమి మీద ఒక అక్రమార్కుడి కన్ను పడింది.. ఆ భూమిని కబ్జా చేసుకొని అది తనదేనంటూ దబాయించాడు.. కాళ్ళ వేళ్ళబడిన ఇవ్వను పో అంటూ బెదిరిస్తున్నాడు.. దీనితో బాధితులు తమ భూమి తమకు ఇవ్వాలి అంటూ మొరపెట్టుకుంటున్నారు. ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ పరిధిలో అదే గ్రామానికి చెందిన మైస బాలయ్య అనే రైతు పేరు మీద సర్వేనెంబర్ 483, 484లో ఎకరా పైగా భూమి ఉంది. ఈ రైతు బతకడానికి ఆ భూమి మాత్రమే ఆధారం. అయితే ఈ రైతు బ్రతికి ఉన్నప్పటికీ చనిపోయాడని నమ్మించి, దొంగ కాగితాలు సృష్టించి తమ భూమిని కబ్జా చేసుకున్నారు అనేది రైతు ఆరోపణ. ఎప్పుడు తమ భూమి కోసం వెళితే బెదిరింపులకు పాల్పడుతున్నారని మైస బాలయ్య, ఆయన కుమారుడు శ్రీకాంత్ లు వెల్లడించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తున్నామని, తమకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటామని ఆయన హెచ్చరించారు. తమ భూమి తమకు కబ్జాదారుల నుంచి విడిపించి ఇప్పించాలని ఈ నిరుపేద రైతు కోరుతున్నాడు.

# రామంతాపూర్‌లో ఏప్రిల్ 19న భవ్య హిందూ సమ్మేళనం

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 17:**




రామంతాపూర్: హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన రామంతాపూర్‌లోని పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో భవ్యమైన హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా శ్రీ భువనేశ్వరి పీఠాధీశ్వరులు, గన్నవరం శ్రీ చిదానంద ఆశ్రమానికి చెందిన శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతి స్వామిజీ హాజరై అనుగ్రహభాషణం చేయనున్నారు.అలాగే వక్తలుగా తెలంగాణ స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంత మహిళా ప్రముఖ్ డా. కళ్ళెం స్వప్న గారు, ఆర్ఎస్ఎస్ అఖిల భారత కార్యాకారిణి సభ్యులు మాననీయ భాగయ్య గారు పాల్గొని హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి, జాతీయ భావనలపై మాట్లాడనున్నారు.కూచిపూడి, భారత నాట్యం, భారతీయ యుద్ధ విద్య కలరిపయట్టు, శాస్త్రీయ సంగీత గానము వంటి సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయి. రామంతాపూర్, మధురానగర్, శ్రీనివాసపురం, గణేష్ నగర్, పీఎస్ కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సమితి అధ్యక్షుడు శ్రీ ఒగిరాల రమేష్, ఉపాధ్యక్షులు శ్రీ జగదీశ్ చంద్ర రావు, శ్రీ యదునందన ఆచార్య, శ్రీ జల్లి వెంకట్ రెడ్డి, శ్రీ బి. మల్లేశం, శ్రీ లక్ష్మణ్ దాస్, ప్రధాన కార్యదర్శి శ్రీ రమేశ్వర్ రావు, సంఘటన కార్యదర్శి శ్రీమతి కామరాజు అరుణ, సంయుక్త కార్యదర్శులు తిందేరు భార్గవి, సోమ శ్రీనివాస్, ఓగిరాల సాయి రామ్, బాల రాజ్ యాదవ్, అనిల్ కుమార్, శేష రెడ్డి, నవీన్ పటేల్, కోశాధికారి శ్రీ బవిరిశెట్టి రమేష్ జి తదితరులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# పిఆర్సిని వెంటనే ప్రకటించాలి




**మిర్యాలగూడ, ఏప్రిల్ 17 (మీడియా టుడే)**

జేఏసీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పిఆర్సిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఉద్యోగ,ఉపాధ్యాయ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 2024 నుండి అమలు పరచాల్సిన పిఆర్సిని ప్రభుత్వం బుట్ట దాఖలు చేసిందన్నారు. సంవత్సరాల తరబడి పెండింగ్ బిల్లులు అమలుకు నోచుకోవడం లేదనీ దీంతో ఉద్యోగ ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. తక్షణం పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని జూన్ 2 నుండి నూతన పిఆర్సి అమలు పరచడంతో పాటు ఉద్యోగ ఉపాధ్యాయుల ఆరోగ్య కార్డులను సమర్థవంతంగా అమలుపరిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలో భాగంగా సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి ఓపిఎస్ ను అమలుపరచాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, ఎస్టియు నాయకులు శ్రీనివాస్, బాలునాయక్ పిఆర్టియు నాయకులు నరసింహస్వామి, సైదయ్య, యూటిఎఫ్ నాయకులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు నరేందర్, ఝాన్సీ, లలిత, నీలిమా, తిరుపతమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం జేఏసీ నిరసన ప్రదర్శన

**మిర్యాలగూడ, ఏప్రిల్ 17 (మీడియా టుడే):**

అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల ప్రధాన సమస్యలైన పిఆర్సి డిఏ పెండింగ్ బిల్లుల చెల్లింపు ప్రమోషన్లు మౌలిక వసతుల కల్పన కొరకు టీజీ జేఏసీ కార్యాచరణలో భాగంగా నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తివీరప్పగూడెం నందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు బొలిశెట్టి బిక్షపతి, గుడిపాటి కోటయ్య లు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలైన ఆరు డిఏ లను మూడు సంవత్సరాలు గడిచినా వేసిన పిఆర్సి కమిటీ నివేదికను సమర్పించకపోవడం, అలాగే ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించడం, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించకపోవడం వంటివి ప్రభుత్వం చేయకపోవడం వల్లనే దశల వారీగా జేఏసీ కార్యక్రమాలు ప్రారంభించిందని, అందులో భాగంగానే నేడు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారని, అపరిష్కృత సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో పోరాటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ




కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు దామోదర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, శ్రీనివాసరెడ్డి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పాటు పై బీజేపీ విషం

**ఎంపీ తేజస్వి సూర్య బేషరతు గా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని... చూపించింది...**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 17**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్-పాకిస్థాన్ విభజన తో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నాము. అని బోయిని వంశీకృష్ణ , ఎంఎస్ డబ్ల్యూ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నారు బోయిని వంశీకృష్ణ మాట్లాడుతూ బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటు గా మార్చుకున్నార ని బోయిని వంశీకృష్ణ మండిపడ్డారు . తెలంగాణ ఏర్పాటు పైన విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుంది. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయా దాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని , దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వల్ల , వేలాది మంది యువకుల బలిదనాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని బీజేపీ నాయకులు తెలుసుకోండి అని ఏద్దేవా చేశారు మా చరిత్ర మూలాలను అవమానిస్తే చూస్తూ ఊరుకోమని , అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆకలినైనా ఓర్చుకుంటారు కానీ , అవమానాన్ని మాత్రం భరించలేరు , అనే విషయం మీరు తెలుసుకొని వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం... మహిళల నాయకత్వం లో పనిచేసిన పార్టీ కాంగ్రెస్. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వం లో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభ లో ఆమోదించారు బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదు.. ఇంత కాలం మోడీ ఈ బిల్లును పట్టించుకోలేదు అని బీజేపీ నేతలు తెలుసుకుంటే మంచిది అని వంశీకృష్ణ అన్నారు

# అంతర్జాతీయ ఇస్కాన్ పోటీల్లో సత్తా చాటిన అక్కాతమ్ముళ్లు

**సట్టా రాజశేఖర్-మానస దంపతుల బిడ్డలకు ప్రశంసా పత్రాలు**

**"భగవద్గీత విలువలతో విశ్వవేదికపై మెరిసిన మోక్షిత, మోక్షజ్ఞ తేజ**

**తల్లిదండ్రుల పెంపకానికి దక్కిన గౌరవం!"**

**జగిత్యాల జిల్లా.ఏప్రిల్ 17 మీడియా టుడే న్యూస్ రిపోర్టర్:( సట్టా రాజశేఖర్**

జగిత్యాల జిల్లా రూరల్ శ్రీ చైతన్య హై స్కూల్ (జదీూజు) జాబితాపూర్..




జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామం గర్వించేలా, గ్రామానికి చెందిన అక్కాతమ్ముళ్లు సట్టా మోక్షిత మరియు మోక్షజ్ఞ తేజ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారు. సట్ట రాజశేఖర్ – మానస దంపతుల సంతానమైన వీరిద్దరూ, ఆధ్యాత్మికతతో పాటు నైతిక విలువల్లోనూ తమకు సాటిలేరని నిరూపించుకున్నారు.ముంబై (జుహు) లోని ప్రతిష్టాత్మక అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో 2026 జనవరిలో పొలాస లో నిర్వహించిన 'వాల్యూ ఎంపవర్మెంట్ కాంటెస్ట్' లో మోక్షిత మరియు మోక్షజ్ఞ తేజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలను అందుకున్నారు. భగవద్గీతలోని సారాంశాన్ని, నైతిక విలువలను విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యంగా ఇస్కాన్ వ్యవస్థాపకులు ఏ.సి. భక్తివేదాంత స్వామి ప్రభుపాద ఆశయాల మేరకు ఈ పోటీలు నిర్వహించబడ్డాయి.తల్లిదండ్రుల కృషితమ పిల్లలను ఆధ్యాత్మిక పథంలో నడిపిస్తూ, అంతర్జాతీయ వేదికపై నిలిపిన సట్టా రాజశేఖర్ – మానస దంపతులను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.ఇస్కాన్ జుహు అధ్యక్షుడు బ్రఝరి దాస్ చేతుల మీదుగా వీరిద్దరూ గుర్తింపు పొందడం విశేషం.గ్రామస్తుల హర్షం: చిన్న వయసులోనే భగవద్గీత వంటి మహోన్నత గ్రంథాలపై పట్టు సాధించి, ముంబై వంటి నగరాల్లో జరిగిన పోటీల్లో గ్రామం పేరు నిలబెట్టడం పట్ల గ్రామస్తులు సంబరాలు చేసుకుంటున్నారు.?చిన్ననాటి నుంచే నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతన అలవడటం మోక్షిత, మోక్షజ్ఞ తేజల ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఈ జిల్లాలోని ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తిదాయకమని. వారు పేర్కొన్నారుశ్రీ చైతన్య హై స్కూల్ డైరెక్టర్ గంగారెడ్డి సార్ గారు ప్రిన్సిపాల్ పూర్ణచంద్. వెంకట్ ప్రశాంత్. వారి క్లాస్ టీచర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వారు పేర్కొన్నారు.


## జడ్పిహెచ్ఎస్ గరిడేపల్లిలో రోడ్డు భద్రతా వారోత్సవాలవగాహనకార్యక్రమం




**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 17 )**

మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ మాట్లాడుతూ మోటార్ సైకిల్ నడుపుతున్న ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, కారు నడిపే ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్ ధరించాలని సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకుండా ప్రతి కుటుంబం యాక్సిడెంట్ కాకుండా కాపాడుకోగలరనీ తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు మోటర్ సైకిల్ ఇవ్వకూడదని తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ ఉపాధ్యాయుడు జి. సాయిలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,సీఆర్పీ రాతి కింది రామకృష్ణ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులకు సత్కారం



**నడిగూడెం ,ఏప్రిల్ 17 (మీడియా టుడే):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ గుండు అనంత రాములు జన్మదినాన్ని పురస్కరించుకొని వారి నివాసాన్ని సందర్శించి సంఘ సభ్యులు, కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో సత్కరించి, స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడమైనది. . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఎం.డి.ఖలీల్ అహ్మద్, కార్యదర్శి లావూరి బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎం.డి. ఇబ్రహీం, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి. అంజయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు మరియు స్థానిక వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు పందిరి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ప్రకాష్ నగర్ లో అల్లరి మూకలు

### భయాందోళనలో వార్డు ప్రజలు




**మిర్యాలగూడ ఏప్రిల్ 17 (మీడియా టుడే):**

మిర్యాలగూడ పట్టణ తొమ్మిదో వార్డు ప్రకాష్ నగర్ లో రోజు రోజుకీ అల్లరి యువకులు ఎక్కువై పోతున్నారు. వార్డులో పోలీసుల నిఘా లేకుండా పోయిందని ప్రజలు అంటున్నారు. యువకులు అర్ధరాత్రి వేళ విచ్చలవిడిగా తిరుగుతూ గంజాయి, మద్యం సేవిస్తూ ఘర్షణలు పడుతున్నారు. ఎక్కడో మొన్న జరిగిన చిన్నపాటి గొడవకి నిన్న అర్ధరాత్రి 30 మంది యువకులు వచ్చి ఘర్షణ సృష్టించారు. ఆ గొడవలకు కాలనీ వాసులు భయభ్రాంతులకు గురియ్యారు. పోలీస్ అధికారులు అర్ధరాత్రి బెల్ట్ షాపులు, బహిరంగ ప్రదేశాలలో నిఘా పెంచాలని వార్డు ప్రజలు పేర్కొన్నారు.

## చిన్నంబావిమండల ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేసిన ఉపాధ్యాయులు



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 17**

టీజీ ఈజేఏసీ పిలుపు మేరకు చిన్నంబావి మండలంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలిసి తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, పీఆర్సీ అమలు చేయాలని, సీపీసీ రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని, హెల్త్ స్కీమ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల తహశీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని టీజీ ఈజేఏసీ నాయకులు కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొని ఐక్యతను చాటారు.